www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

శనివారం 30 ఆగస్టు 2025

సంగారెడ్డి సంచిక : 3 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

### లాభాల్లో మొదలైన మార్కెట్లు

వరుసగా రెండు రోజుల నష్టాల తర్వాత భారత స్టాక్ మార్కెట్లు శుక్రవారం (ఆగ స్టు 29, 2025) లాభాలతో ప్రారంభమయ్యాయి. మార్కె ట్లలో నెలకొన్న అనిశ్చితికి కొంత విరామం లభించి నట్లు కనిపిస్తోంది.ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 130 పాయింట్లు లాభపడి 80,209 వద్ద, నిఫ్టీ 43 పాయింట్లు వృద్ధి చెంది 24,537 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. ఈ సానుకూల ధోరణి ఇన్వెస్టర్లకు కొంత ఊరటనిచ్చింది. నేటి మార్కెట్లలో కొన్ని ప్రముఖ కంపెనీల షేర్లు లాభాలను నమోదు చేశాయి. ప్రస్తుతానికి లాభాల్లో ఉన్న షేర్లలో హిందుస్థాన్ యూనిలీవర్, ఏషియన్ పెయింట్స్, ×ుజ, ట్రెంట్, మరియు కోటక్ బ్యాంక్ ఉన్నాయి. ఈ షేర్లు మార్కెట్ పుంజుకోవడానికి సహాయపడ్డాయి.

# ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం

- కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలి:
- పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి
- ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చు
- నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలి



హైదరాబాద్

పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధనా సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం - మిగతా 3లో



## సీఎం సహాయ నిధికి సందీప్ రెడ్డి విరాళం

హైదరాబాద్

టాలీవుడ్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి సీఎం సహాయక నిధికి విరాళాన్ని అందించారు. తెలంగాణ వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల జన జీవనం స్తంభించిపోయింది. ముఖ్యంగా కామారెడ్డి సిద్దిపేట, సిరిసిల్ల, ములుగు, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలను సైతం భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. ఇలాంటి సమయంలో తన వంతుగా సాయం చేసేందుకు దర్శకుడు సందీప్‌రెడ్డి ముందుకు రావాడాన్ని తన అభిమానులు సంతోషిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని సందీప్‌రెడ్డి వంగాతో పాటు తన సోదరుడు ప్రణయ్ రెడ్డి కలుసుకున్నారు. భద్రకాళి ప్రొడక్షన్స్ తరపున సీఎం సహాయక నిధికి రూ.10 లక్షల విరాళాన్ని - మిగతా 3లో

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం

- అమీర్‌పేట, బంజారాహిల్స్, మణికొండ, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో భారీ వర్షం
- విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే వారికి ఇబ్బందులు
- ఫ్లైఓవర్ల కింద, బస్‌స్టాప్‌ల వద్ద తలదాచుకున్న ప్రయాణికులు





## వాట్సాప్ స్క్రీన్ షేరింగ్‌తో కొత్త మోసం

- తెలంగాణ పోలీసుల హెచ్చరిక
- వాట్సాప్ స్క్రీన్ షేరింగ్‌తో సైబర్ నేరగాళ్ల కొత్త మోసాలు
- కస్టమర్ సపోర్ట్, బ్యాంకు సిబ్బంది పేరుతో ఫోన్లు
- తెలియని వ్యక్తులు వాట్సాప్ గ్రూపుల్లో యాడ్ చేస్తే లెఫ్ట్ అవ్వాలని సూచన



## మోదీకి జపాన్‌లో ప్రత్యేక కానుక..

- ఏమిటీ 'దరుమా బొమ్మ' కథ?
- జపాన్ పర్యటనలో ప్రధాని మోదీకి ప్రత్యేక కానుక
- 'దరుమా' బొమ్మను బహూకరించిన ఆలయ ప్రధాన పూజారి
- పట్టుదలకు, అదృష్టానికి చిహ్నంగా భావించే బొమ్మ




## చైనాతో సంబంధాల బలోపేతానికి భారత్ సిద్ధంగా ఉంది

- చైనాతో బంధంపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు.. ఆ మూడే ఆధారం!
- పరస్పర గౌరవం, ప్రయోజనాలే కీలకం అన్న ప్రధానమంత్రి మోదీ
- జపాన్ పర్యటనలో ఓ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడి



## అమెరికా సుంకాల విధింపును వ్యతిరేకిస్తున్నాం

- భారత ఎకానమీపై ట్రంప్ వ్యాఖ్యలు..
- ఆస్ట్రేలియా మంత్రి కీలక వ్యాఖ్యలు
- భారత ఆర్థిక వ్యవస్థపై డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యల ఖండన
- భారత్‌లో అద్భుత అవకాశాలున్నాయన్న ఆస్ట్రేలియా వాణిజ్య మంత్రి

## త్వరలోనే అన్ని జిల్లాలకు యూరియా



- యూరియా కొరతతో కొంతమంది రాజకీయులు
- యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు..
- వచ్చే రెండు రోజుల్లో 21,325 మెట్రిక్ టన్నుల యూరియా
- తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు - మిగతా 3లో




## జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలి

'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'

దిల్లీ

జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, - మిగతా 3లో



## రామసేతుకు జాతీయ హోదా

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు
- రామసేతుకు జాతీయ హోదాపై సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్
- విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు
- కేంద్ర సాంస్కృతిక శాఖ, పురావస్తు శాఖకు నోటీసులు

## ప్రజల గోడును గాలికొదిలేసి.. విలాసవంతమైన ప్రాజెక్టులపై సమీక్షలా



భారీ వర్షాలతో ప్రజాజీవనం స్తంభించింది

పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగింది

"సీఎం రేవంత్ రెడ్డి ప్రజల కష్టాలు పట్టించుకోవడం లేదు

## రష్యాకు మద్దతు..

### భారత్, చైనాకు అమెరికా సెనేటర్ హెచ్చరిక

రష్యా నుంచి చమురు కొనుగోళ్లపై భారత్‌కు అమెరికా సెనేటర్ హెచ్చరిక

పుతిన్‌కు మద్దతిస్తున్నందుకు భారత్ మూల్యం చెల్లిస్తోందన్న లిండ్సే గ్రాహం

మీ వల్లే ఉక్రెయిన్‌లో అమాయకులు చనిపోతున్నారంటూ తీవ్ర విమర్శ

చైనా, బ్రెజిల్‌కు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని హెచ్చరిక

కీవ్‌లో 23 మంది మృతి చెందిన ఘటన తర్వాత గ్రాహం సంచలన వ్యాఖ్యలు



# గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్





**ఆసుపత్రి వర్గాలకు ఒక్కసారిగా దడ పుట్టించిన ఎమ్మెల్యే**

**అన్ని విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే**

**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా హడలిపోయాయి. ఆసుపత్రిలో ఉన్న అన్ని విభాగాలను ఆయన పరిశీలించారు. వివిధ విభాగాలలో ఉన్న పేషంట్లను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
అదేవిధంగా వైద్యం ఏ విధంగా అందుతుందని పర్యవేక్షించారు. దీంతో ఆసుపత్రి వర్గాలు ఒక్కసారిగా చెమటలు కక్కుకున్నాయి. ఆసుపత్రి రెసిడెన్షియల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజు వెంటనే ఎమ్మెల్యేను కలిసి అన్ని విభాగాలను చూపించారు. ఆస్పత్రి లో ఉన్న పరిస్థితులను ఎమ్మెల్యే కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఏ ఒక్కరికి వైద్యపరంగా ఇబ్బందులు ఉండకూడదని ఖరాఖండిగా వైద్యులకు సూచించారు. 24 గంటలు వైద్య సేవలు అందించాలని వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కొత్తగా నిర్మాణం జరుగుతున్న ఆసుపత్రి భవన నిర్మాణాలను పరిశీలించారు. పూర్తి నాణ్యతతో నిర్మాణపు పనులు జరగాలని సదరు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి జాప్యం జరిగిన... లోపాలు జరిగిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు ఉన్నారు.

# ఒక కోటి 59 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాకూర్

**- అభివృద్ధి సంక్షేమ కాంగ్రెస్ సర్కార్ లక్ష్యం**



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** గోదావరిఖని పాతగా ఉన్న డివిజన్ 47 నూతన డివిజన్ 58 డివిజన్ లో ఒక్క కోటి 59 లక్షల ట్రాన్స్ఫర్ డ్యూటీ నిధులతో ( రమేష్ నగర్, ఎన్ టీ ఆర్ నగర్, కాకతీయ నగర్, మరియు గణేష్ నగర్ లో ) అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ చేయుటకు మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన రామగుండం నియోజవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాగూర్ ఎమ్మెల్యే ఠాగూర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సాగరంతో అభివృద్ధి పనులు 300 కోట్ల రూపాయలతో రామగుండం నియోజవర్గంలో సిసి రోడ్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ త్రాగునీరు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుంది రామగుండంలో వన్ ఇంటు 800 విద్యుత్ పవర్ ప్లాంట్ ను త్వరలో ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం ఎం ఎస్ రాజ్ ఠాకూర్ లబ్ధిదారులకు 4,687 కొత్త తెల్ల రేషన్ కార్డు పంపిణీ చేయడం జరిగింది కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ దాదాపు ఏడు కోట్ల 50 లక్షలు ఇప్పటివరకు ఇవ్వడం జరిగింది ప్రజా ప్రభుత్వంలో నిరుపేద కుటుంబాలకు అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త రేషన్ కార్డు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి వారిలో రేవంత్ రెడ్డి ఇస్తున్నారు ఈ నగరానికి అభివృద్ధి చేయాలి అనే ఆలోచనతో ముందుకు వెళ్తున్న ప్రతి నిరుపేద కుటుంబాలకు గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అదే విధంగా చేస్తున్న, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పొరేటర్లు వివిధ విభగల అధ్యక్షులు సోషల్ మీడియా డివిజన్ ప్రజలు తదితరులు ఉన్నారు.

# కోనాపూర్ చెరువు కట్టని పరిశీలించిన ప్రతాప్ రెడ్డీ

**అకాల వర్షానికి కోనాపూర్ చెరువుకి గండి**

**నీట మునిగిన కోనాపూర్ పంట పోలాలు**

**కౌలు రైతుల ఆవేదన**

**రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్:** గజ్వేల్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో భారీ వర్షాలు కురవడం వలన కోనాపూర్ చెరువుకి గండిపడి కట్ట తెగిపోవడం జరిగింది. ఈరోజు గజ్వేల్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి గండిపడి కట్ట తెగిపోయిన కోనాపూర్ చెరువును బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు రైతులు వంటేరు ప్రతాప్ రెడ్డికి తమ బాధలు తెలుపుకుంటూ సరియైన సమయంలో రైతుబంధు అందగా అప్పులు చేసి పెట్టుబడి పెట్టి, యూరియా కోసం భార్యా పిల్లలతో ఫర్టిలైజర్ షాప్ లో చుట్టూ రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తూ ఫర్టిలైజర్ షాపుల చుట్టూ తిరిగిన యూరియా మసాల దొరకకా ఇబ్బంది గురవుతున్నామని, ఇప్పుడు ఈ అకాల భారీ వర్షాల వలన చెరువులకు గండ్లు పడి చెరువు కట్ట తెగిపోవడం వలన తమకు పంట నష్టం జరిగిందని, అప్పులు కట్టలేని పరిస్థితిలో ఉన్నామని, ఎకరానికి 25 వేల రూపాయలు పంట నష్టం ప్రభుత్వం ఇవ్వకపోతే తమకు ఆత్మహత్యమే శరణ్యమని వంటేరు ప్రతాప్ రెడ్డి గారి ముందు రైతులు ఆవేదనను వ్యక్తం చేశారు గజ్వేల్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో పెద్ద చెరువు గండిపడి దాదాపు చెరువు కింద 100 ఎకరాలలో వరి నాట్లు వేసుకొని వరి పంటను సాగు చేస్తుంటే భారీ వర్షానికి పెద్ద చెరువు కట్ట తెగి పంటలు మునిగి 100 ఎకరాలను పంట నష్టం జరిగిందన్నారు చిన్న సన్నకారు రైతులు కాబట్టి పొలాలు కౌలు తీసుకొని వ్యవసాయమే ఆధారంగా బ్రతుకుతున్నారు కట్ట తెగిపోవడం వలన తాము పొలానికి పెట్టిన పెట్టుబడి పోయిందని కౌలు తీసుకొని చదును చేసుకుంటున్నా రూపాయలు కూడా పోయాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ దిగ్భ్రాంతి గురవుతున్నారని తెలిపారు వెంటనే మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి పంట నష్టపోయిన ప్రతి రైతుకు 25 వేల నుండి 30 వేల రూపాయలు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు సిద్దిపేట జిల్లా కలెక్టర్ గారు మరి ఆర్డీవో గారు సంబంధిత అధికారులు భారీ వర్షాల వలన గజ్వేల్ నియోజకవర్గం లో సిద్దిపేట జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు నష్టపరిహార మందే విధంగా జాలి హృదయాలతో రైతులను ఆదుకోవాలని ప్రతాప్ రెడ్డి కోరారు అధికారుల నిర్లక్ష్యం వలన ఈ కట్ట తెగిపోవడం జరిగిందన్నారు. కోనాపూర్ గ్రామంలో గండిపడి కట్ట తెగిపోయిన చెరువును వెంటనే గండిని పూడ్చి, చెరువుకట్ట పనులను పూర్తి చేయాలన్నారు , అలాగే ఈ చెరువుకు మత్తడి నిర్మాణం కూడా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో మరియు భారీ వర్షాలు పడుతున్న క్రమంలో నిర్లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని వంటేరు ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈరోజు కూడా రైతులు యూరియా కోసం ఫర్టిలైజర్ల షాపుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు ఈ కాంగ్రెస్ మీరు ఎలా ఉందంటే దున్నపోతు మీద వర్షం పడ్డట్లుగా ఉందని దైవ చేశారు. కనీసం రైతుల పట్ల మానవతా దృక్పథం ఆలోచించి రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా రైతులకు కావాల్సిన యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మండల పార్టీ అధ్యక్షుడు బెండే మధు, అక్కరం గ్రామ సర్పంచ్ బాల్ చందర్, మండల ఎంపిటిసిల ఫోరం ప్రెసిడెంట్ ఆంజనేయులు,ఉపసర్పంచ్ మల్లేశం, బి. ఆర్. ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తయ్య,రైతులు బాల నర్సయ్య,రాజయ్య, నవీన్,కృష్ణ,సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర వైఎస్ఆర్ పార్టీ మేధావుల ఫోరం కార్యదర్శిగా కొడమంచిలి హరీష్ కుమార్.



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు మండలం పెనికేరు గ్రామానికి చెందిన కొండమంచిలి హరీష్ కుమార్ ని నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్ జర్నలిస్టుగా గుర్తింపు పొందిన హరీష్ వైఎస్ఆర్ పార్టీ సానుభూతి పరుడిగా ఉన్నారు. తనకు ఈ పదవ రావడానికి సహకరించిన జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డికి ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ కోసం పాటుపడతారని ఈ సందర్భంగా హరీష్ కుమార్ తెలిపారు.

## విశ్వ సాహితి కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడిగా మసురం రాజేంద్ర ప్రసాద్ నియామకం



**సామాన్యుడి అస్త్రం జనగామ:** విశ్వ సాహితి కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షుడిగా కవి, ప్రముఖ చిత్రకారులు మసురం రాజేంద్ర ప్రసాద్ ను నియామించామని కళావేదిక చైర్మన్ కె.రమావతి శుక్రవారం పంపిన నియామకపత్రంలో పేర్కొన్నారు
ఒక ఆశయంతో సాహిత్యాభిలాషతో నిరంతర సాహిత్య సాంస్కృతిక సామాజిక సేవ కార్యక్రమాలు చేయాలని తలంపుతో విశ్వ సాహితి కళావేదిక ప్రారంబించామని జనగామ జిల్లాకు అధ్యక్షుడిగా రాజేంద్ర ప్రసాద్ ను నియమించామని తెలిపారు. సాహిత్య, సాంస్కృతిక, సమాజసేవ కార్యక్రమాల్లో నిరంతరం కొనసాగాలని ఆకాంక్షిస్తూ రమావతి తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ రమావతికి కృతజ్ఞతలు తెలిపారు రాజేంద్రప్రసాద్ నియామకం పట్ల జనగామ జిల్లా కవులు,కళాకారులు, కళా సాహితి సంస్థలు హర్షం వ్యక్తం చేశాయి కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు జి. కృష్ణ, అభినందన కల్చరల్ సొసైటీ అధ్యక్షులు అయిలా సోమనరసింహాచారి, కవి హృదయం సాహిత్య వేదిక అధ్యక్షులు పెట్లోజు సోమేశ్వరా చారి తెరసం జిల్లా అధ్యక్షులు పానుగంటి రామమూర్తి, శ్రీశ్రీ కళావేదిక జనగామ జిల్లా అధ్యక్షులు లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, డాక్టర్ వేముల సదానందం, జె ఎస్ కె మ్యూజికల్ రికార్డింగ్ స్టూడియో, చిలుమోజు సాయికిరణ్, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,కవులు మాన్యపు భుజేందర్, అంకాల సోమయ్య, మ్యూజిక్ ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

## ముసాయిదా ఓటర్ జాబితాను పరిశీలిస్తున్న: కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల 16 వార్డుల ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి జాబితాలో ఉన్న అభ్యంతరాలను స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి డి శ్రీకాంత్ కి వివరిస్తున్న మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గాండ్ల సురేష్, గుండ్ల వెంకటేశ్వర్లు, ఎండి యాకూబ్ అలీ, పెనుగొండ.సాంబశివరావు, మహిళా కమిటీ సభ్యులు గద్దల ఆదిలక్ష్మి, కొలపిన్ని మానస తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ ఓ రాజకీయ అజ్ఞాని

**55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఎంతమందిని సీఈవోలను చేశారు?**



**సామాన్యుడి అస్త్రం ధర్మపురి:** పెగడపెల్లి:బీహార్ రాష్ట్రంలో పర్యటిస్తున్న రాహుల్ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి బిజెపి పార్టీనే కేంద్రంలో అధికారంలో ఉందని కలలు కంటున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ ఎద్దేవాచేశారు.అందుకే దేశంలోని టాప్ 500 కంపెనీల్లో ఎంతమంది దళిత ఆదివాసీ,వెనుకబడిన తరగతులకు చెందినవారు సీఈవోలుగా ఉన్నారని ప్రశ్నించడం సిగ్గుచేటని అన్నారు. రాహుల్ గాంధీ ఓ రాజకీయ అజ్ఞాని అని ఈ దేశాన్ని 55 సంవత్సరాలు మీ ముత్తాత,నానమ్మ,నాన్న పరిపాలించారు అనే విషయాన్ని మరచిపోయావా చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. 55 సంవత్సరాలు ఏకచత్రాధిపత్యంగా భారతదేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితులు ఆదివాసీలు వెనుకబడిన తరగతులకు చెందిన వారికి కనీస సౌకర్యాలు కల్పించలేని దుస్థితిలో ఉందన్నారు. నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అయ్యాకనే ఈ దేశంలోని 18 వేల ఆదివాసి గ్రామాలకు ప్రాథమిక సౌకర్యాలు అయిన రోడ్లు,తాగునీరు, రవాణా,విద్యుత్తు లాంటి సౌకర్యాలు ఏర్పరచిన ఘనత మోడీ గారిదేనని అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి గారి నేతృత్వంలో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకము ద్వారా ప్రతి ఐదు వందలు జనాభా కలిగిన దళితవాడలకు ఆదివాసి తండాలకు మట్టి రోడ్డు నిర్మాణం ప్రతి 1000 మంది జనాభా కలిగిన దళిత కాలనీలకు ఆదివాసి తండాలకు తారు రోడ్డు వేయించారని గుర్తు చేశారు. అంతేకాకుండా రాజ్యాంగబద్ధమైన దేశ అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిలో ఓ దళిత జాతికి చెందిన రామ్నాథ్ కోవింద్ గారిని ఒక ఆదివాసికి చెందిన ద్రౌపది ముర్ము గారిని రాష్ట్రపతులుగా చేసిన ఘనత కూడా బిజెపి ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని పారద్రోలలేదు కానీ గరీబులైన దళితులను,ఆదివాసీలను ఊరు బయటకు పారద్రోలిందని అన్నారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి తోడేటి గట్టయ్య ఉపాధ్యక్షుడు వరద రాము బిజెవైయం అధ్యక్షుడు జక్కుల హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడిద పాఠశాల లో శాస్త్ర సాంకేతిక విజ్ఞాన సదస్సు

**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** ప్రస్తుత ఆధునిక కాలంలో విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సైంటిఫిక్ మోటివేషన్ ఇన్స్ట్రక్టర్ సంకురాత్రి శ్రీనివాస్ అన్నారు. ఏడిద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు చింత జయలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక విజ్ఞాన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ ఉపయోగాలు ఎన్నో ఉన్నాయని కాబట్టి విద్యార్థి దశ నుండే శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. తను కూడా చిన్నది గ్రామంలో చదువుకున్నానాని కాబట్టి ఇక్కడ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగించడానికి వచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ లో పలు నమూనాలపై ప్రయోగాలను చేయించారు. పాడైపోయిన విద్యుత్ పరికరాలను తిరిగి ఉపయోగించే విధానం, సోలార్ లైట్లు వెలిగించే విధానం, రోబోలు, పర్యావరణ కాలుష్యం వల్ల వచ్చే నష్టాలు గురించి పలు ప్రయోగాలు చేసి వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు చింతా జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ జ్ఞానం పెరగాలంటే పాఠశాల స్థాయిలోనే అధిక శాతం వారితో ప్రయోగాలు తప్పనిసరి అని అన్నారు. రిటైడ్ ప్రధాన ఉపాధ్యాయులు గెడా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయోగాలు చేసేటప్పుడు ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం ద్వారా విద్యార్థుల సమస్య పరిష్కార నైపుణ్యాలు, సృజనాత్మకత పెరిగి కొత్త ఆలోచనలతో ముందు సాగుతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మోదుగు ఆకులతో 7అడుగుల గణపతి అద్భుతం

**తయారుచేసిన దయాకర్ ను సన్మానించిన రామకోటి సంస్థ**

**భక్తికళ అమోఘమని కొనియాడిన రామకోటి రామరాజు**

**ప్రకృతి పర్యావరణం కోసం గొప్ప ఆలోచన అభినందనీయం**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షనే లక్ష్యంగా గత 21 సంవత్సరాల నుండి మట్టి గణపతులను పంపిణి చేసిన గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ మరో అడుగు ముందుకేసి కళత్మాకతో తీర్చి దిద్దిన వారిని కూడా సన్మానించి ప్రోత్సాహిస్తుంది. అందులో భాగంగా వర్గల్ మండలానికి చెందిన దయాకర్ అనే కాలేజీ యువకుడు మోదుగు ఆకులను ఉపయోగించి 7 అడుగుల భారీ గణపతిని అద్భుతంగా తయారుచేసిన సందర్భంగా శుక్రవారం నాడు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు సందర్శించి దయాకర్ ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతిలో ఉన్న ప్రతి దాన్ని ఉపయోగించి వినాయకుణ్ణి తయారు చేసుకొని పూజించుకోవచ్చని వర్గల్ కు చెందిన అయ్యగల్ల వెంకటేష్, రాములమ్మ దంపతుల కుమారుడు దయాకర్ నిరూపించారు. మోదుగు ఆకులను ఉపయోగించి 3రోజులు శ్రమించి 7అడుగుల భారీ గణపతిని అద్భుతంగా రూపొందించి నేటి యువతకు ఆదర్శ ప్రాయంగా నిలిచారన్నారు. ప్రతి సంవత్సరం వినూతనంగా తయారు చేయడం దయాకర్ కళ ఓ ప్రత్యేకత అన్నారు. గణపతుల వల్ల చాలా ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి కళాత్మక గణపతి గాని, మట్టి గణపతిని గాని ప్రతిష్టించినట్టయితే ఏ జీవరాసికి నష్టం వాటిల్లదన్నారు. ఈ కార్యక్రమంలో తాళ్ళ పాండు, బుడిగే నాగరాజు, వెంకటేష్, స్వామి, కనకయ్య, బద్రి, సామాజిక కార్యకర్త సాధిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ జ్వరంతో మరో విద్యార్థి మృతి

**ప్రతి గ్రామంలో పారిశుధ్యం లోపించింది**

**గ్రామాలలో డెంగ్యూ జ్వరం మృత్యు గంటలు మోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు**

**చిన్నచిన్న పిల్లలు చనిపోతూ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకు**

**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** జగదేపూర్ మండలంలోని అన్నాసగర్ గ్రామంలో యశ్వంత్ అనే విద్యార్థి వయసు పది సంవత్సరాలు డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ మృతి చెందాడు విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ధైర్యంగా ఉండాలని చెప్పి మనోధైర్యాన్ని కల్పించారు.

**వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ**

పది సంవత్సరాలు వయసు కలిగిన యశ్వంత్ అనే విద్యార్థి డెంగ్యూ జ్వరంతో చనిపోవడం చాలా బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు. దాదాపు అన్నాసాగర్ గ్రామంలో 200 మంది వరకు ప్రజలు విష జ్వరాలతో డెంగ్యూ జ్వరాలతో మంచమేక్కారని చాలామంది గజ్వేల్ లోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో కెళ్ళి చికిత్స పొందుతున్నారని తెలిపారు. మొన్ననే గ్రామమైనటువంటి తిమ్మాపూర్ గ్రామంలో కొంత మహేష్ 35 శ్రావణ్ 16 సంవత్సరాలు వయసు కలిగిన ఇద్దరు డెంగితో చనిపోయారని వారి కుటుంబాలను మాజీమంత్రి హరీష్ రావు పరామర్శించారని తెలిపారు అయినా ఈ ప్రభుత్వానికి చల్లడం లేకుండా పోయిందని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. ఈ గ్రామాలలో డెంగ్యూ జ్వరం మృత్యు గంటలు మోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని తెలిపారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతుందని చిన్నచిన్న పిల్లలు చనిపోతూ ఉంటే ఈ ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకని తెలిపారు. డెంగ్యూ జ్వరాల బారిన పడి చనిపోయిన కుటుంబ సభ్యులు శోకసముద్రంలో మునిగారని తెలిపారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించలేని స్థితిలో మంత్రులు ముఖ్యమంత్రి ఉన్నారని తెలిపారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ముందు చూపుతో వర్షాకాలం సీజన్ ప్రారంభం కాకముందే అధికారులకు ఆదేశాలు జారీ చేసి పంచాయతీ సెక్రెటరీ ల ద్వారా గ్రామాలలో ప్రజల ఆరోగ్యం పట్ల స్పెషల్ డ్రైవ్ చేపట్టే వారని తెలిపారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ట్రాక్టర్ ఇచ్చి తడి చెత్త పొడి చెత్త బుట్టలను పంపిణీ చేసి నేరుగా ట్రాక్టర్ ద్వారా ప్రతి ఇంటి ముందుకు వెళ్లి చెత్త సేకరణ చేసి , వర్షాకాలంలో సైతం ఎక్కడ కూడా నీటి నిల్వ లేకుండా చేసి పెంట కుప్పలు లేకుండా, గడ్డి లేకుండా, చెత్త లేకుండా చేసి ఫ్రైడే డ్రై డే అనే కార్యక్రమల ద్వారా, ప్రజల ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలను అప్రమత్తం చేస్తూ చైతన్యవంతం చేసి ప్రజలను పిల్లలను సురక్షితంగా ఉంచి ప్రజలను విష జ్వరాల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలను చేపట్టి ఆరోగ్య రహిత గ్రామాలుగా పరిశుభ్ర గ్రామాలుగా మార్చిన ఘనత గతంలోని కేసీఆర్ ప్రభుత్వానిది. గతంలోని కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ గ్రామంలో కూడా పారిశుధ్య లోపం లేదన్నారు గ్రామాలు ఆరోగ్య గ్రామాలుగా మారాయన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పారిశుద్ధ్య పనులను కూడా పట్టించుకోవడంలేదని గ్రామాలలో పారిశుధ్యం పడకేసిందని తెలిపారు దానితో గ్రామాలలోని ప్రజలు విష జ్వరాలతో , డెంగీ జ్వరాలు ప్రబలి పడకెక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాలు అనాలోచిత విధానాలు ముందు చూపులేని ప్రణాళికలు అసమర్థ పాలన అని తెలిపారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం పారిశుద్ధ్య నివారణకు ఇచ్చిన గ్రామంలోని ట్రాక్టర్లు పడవుపడి పోయినయి అన్నారు. సెక్రటరీలు తమ దగ్గర ట్రాక్టర్లు నడపడానికి డీజిల్ కు డబ్బులు లేక గ్రామపంచాయతీలకు తాళాలు వేస్తున్నారని తెలిపారు. గ్రామాలలో చెత్త చెదారంతో నిండిపోయి ,పెంట కుప్పలు, గడ్డి పెరిగి, నీటి నిల్వలు ఉండి గ్రామాలలో దోమలు స్వైర విహారం చేస్తున్నాయని మృత్యు ఘంటకలు మోగిస్తున్నాయని కనీసం దోమలను చూడ నివారణ చేయలేని పరిస్థితులలో కాంగ్రెస్ అసమర్థ రేవంత్ రెడ్డి దద్దమ్మ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తుందని ప్రజల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. గజ్వేల్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో పారిశుధ్యం లోపించిందని గ్రామాలు విష జ్వరాలతో సతమతమవుతున్నాయని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు వెంటనే స్పందించి డిఎంహెచ్వోలకు ఆదేశాలు జారీ చేసి గజ్వేల్ నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో ప్రజల ఆరోగ్యం పట్ల స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ప్రతి గ్రామానికి ప్రజల ఆరోగ్యల రిత్య షెడ్యూల్ తగ్గేవరకు స్పెషల్ ఆఫీసర్ను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు గ్రామాల యొక్క హెల్త్ నివేదికలను తెప్పించుకొని ప్రజలను పిల్లలను ఆరోగ్యంగా ఉంచాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ గారిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ విధానాలు ముందు చూపు లేని ఆలోచనలు ఇలానే కొనసాగితే తెలంగాణ రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ వచ్చే విధంగా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి అసమర్థ పాలన ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లావణ్య మల్లేశం, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకట నర్సు, మాజీ సర్పంచ్ సుమన్, గ్రామకమిటీ అధ్యక్షుడు కుమార్, స్వామి మల్లేశం తదితరులున్నారు.



## విడుదల చేసిన ఓటర్ డ్రాఫ్ట్ జాబితాను పరిశీలిస్తున్న అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సామాన్యుడి అస్త్రం అశ్వాపురం :** పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గారి ఆదేశాల మేరకు శుక్రవారం అనగా ఆగస్టు 28న రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు విడుదల చేసింది ఇట్టి జాబితాను ఆగస్ట్ 29, 30,31 మూడు రోజులు ప్రతీ కార్యకర్త, నాయకులు ఓటరు జాబితా సేకరించి గ్రామస్థాయిలోనే పరిశీలించి ఆగస్ట్ 31వ తేదీ లోగా అభ్యంతరాలను అధికారులకు తెలియపరచటం కొరకు నిన్న విడుదల చేసిన ఓటర్ డ్రాఫ్ట్ జాబితాను అశ్వాపురం మండల కేంద్రంలోని గల పంచాయతీ కార్యాలయంలో పరిశీలిస్తున్న అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15 వ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ లోని పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏ ఇల్లంతకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు అలాగే కరీంనగర్ జిల్లా డిసిసి అధ్యక్షులు ,మానకొండూరు శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ సోదరుడు కవ్వంపల్లి రాజేశం ఇటీవల మరణించగా ఈ రోజు అలుగునూర్ శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సలీం, (ఎ.ఎమ్ సి)డైరెక్టర్ సూర్య, జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు రేణుక శివకుమార్ యూత్ నాయకులు సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


## హుజురాబాద్ డివిజన్ స్వేరోస్ నూతన కమిటీ ఏర్పాటు



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** స్వేరోస్ ఫౌండర్ తెలంగాణ రాష్ట్ర మాజీ అడిషనల్ డీజీపీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశానుసారం ఈరోజు హుజురాబాద్ డివిజన్ కమిటీ ముఖ్య అతిథులుగా స్వేరోస్ రాష్ట్ర కోకన్వీనర్ గడప రాజు, స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి ప్రవీణ్ ఆకినపల్లి వేయడం జరిగింది అధ్యక్షులు :వాగ్దేవి మహిపాల్ రెడ్డి సలహాదారుగా : నవీన్ డివిజన్ అధ్యక్షులు : రాజేష్ ప్రధాన కార్యదర్శి : నరేందర్ ఉపాధ్యక్షులు : 1. చంద్ర 2. ప్రదీప్ అధికార ప్రతినిధి : కీర్తి జాయింట్ సెక్రెటరీ:1. శ్రీరామ్ 2. భార్గవి 3. సౌమ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ : 1.మధుకర్ 2. అక్షయ్ కుమార్ 3.మనీష్ 4.మేఘన. లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.. దీనికి సహకరించిన సీనియర్ స్వేరో నాయకులు స్వేరో రాజుగారికి, జిల్లా అధ్యక్షులు జట్టుపల్లి అనిల్ కుమార్ గారికి కృతజ్ఞతలు.

## శ్రీ షిరిడి సాయిలో తెలుగు భాషా దినోత్సవం

**56 అక్షరాల వాగ్దేవతా చిత్రపటాలు ప్రదర్శన**



**సామాన్యుడి అస్త్రం కోనసీమ :** తెలుగు భాషా దినోత్సవ వేడుకలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిరిడి సాయి విద్యాసంస్థల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. గిడుగు వెంకట రామమూర్తి 162వ జయంతి పురస్కరించుకుని జరుపుకునే తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి పాఠశాల విద్యార్థులతో పాటు ఇదే విద్యా సంస్థకు చెందిన ఈశ్వర్ విద్యాలయ జూనియర్ మహిళా కళాశాల విద్యార్థునిలు పాల్గొన్నారు. తెలుగు 56 అక్షరాల వాగ్దేవతా చిత్రపటాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ ఉమారాణి మాట్లాడుతూ ప్రతి అక్షరానికి ఒక అధిదేవత ఉంటుందని అవన్నీ బీజాక్షరాలని తెలిపారు. అ నుండి అః వరకు గల అక్షరాలను చంద్రఖండం అంటారని, క నుండి భ వరకు ఉన్న 24 అక్షరాలను సౌరఖండం, మ నుండి క్ష వరకు 10 అక్షరాలను అగ్ని ఖండంగా పిలుస్తారని ఉమారాణి తెలిపారు. అలాగే క నుండి జ వరకు గల ఐదు అక్షరాల అధిదేవత కామేశ్వరి కాగా ఛ నుండి వరకు గల వర్ణాలకు అధి దేవత మోదిని, ట నుండి ణ వరకు విమల, త నుండి న వరకు అరుణ, ప నుండి మ వరకు జయని అధిదేవతలుగా ఉంటారన్నారు. అగ్ని ఖండంలో య,ర,ల,వ అనే అక్షరముతో అధిష్టాన దేవత సర్వేశ్వరి జాగా "శ,ష,వ,హ,క్ష" లకు అధిదేవత కౌలిని అని ఈ అధిదేవతలు అందరిని వాగ్దేవతలు అంటారని ఉమారాణి విద్యార్థులకు వివరించారు. అలాగే తెలుగు భాషలోనే వర్ణమాల అంతర్నిర్మాణం మన జన్యు నిర్మాణాన్ని, క్రోమోజోములను ప్రభావితం చేస్తుందని మన నిత్యజీవితంలో సంభాషించే ఈ శబ్దాలే మన పైన, పక్కృతి పైన ప్రభావం చూపిస్తాయని అందుకు వేద శాస్త్రాలే నిదర్శనమని ఉమారాణి తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన 56 వాగ్దేవతల చిత్రమాలిక ప్రదర్శన విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.

# పెస నిబంధనలు గాల్లోకి ఆదివాసీల భూములు సింగరేణికి

**పెస నిబంధనలు ఉల్లంఘిస్తూ సింగరేణి అనుకూలంగా వ్యవహరిస్తున్న భూసేకరణ అదికారి**

**నకిలి పెస గ్రామ సభ తీర్మాన పత్రాలను సృష్టించి ఉన్నత అదికారులకు సమర్పణ**

**గ్రామ పంచాయతిలో ఒక రకంగా భూసేకరణ అదికారి వద్ద ఇంకో రకమైన తీర్మానం**

**భూసేకరణ అధికారిని తక్షనమే సస్పెండ్ చేయాలనీ ఆదివాసీల డిమాండ్**

**జిల్లా కలెక్టర్ స్పందించాలి: తిర్లాపురం ఆదివాసీ రైతులు**




**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలం ఆదివాసి భవన్ నందు నిర్వహించిన పత్రిక విలేకరి సమావేశంలో మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టును నందు భూములు కోల్పోతున్న తిర్లాపురం గ్రామ ఆదివాసీలు భూసేకరణలో అధికారులు చేస్తున్న అక్రమాలను తెలియజేస్తూ వారి ఆవేదనను తెలియజేసినారు. భూసేకరణ చట్టం-2013 సెక్షన్ 41(3) ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలో జరిపె భూ సేకరణలో పెస గ్రామ సభ తప్పని సరి అని నిబంధనలు ఉన్నందున మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్ట్ భూసేకరణ కొరకు సుమారు నాలుగు సార్లు తిర్లాపురం గ్రామంలో పెస గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఇట్టి పెస గ్రామసభలో భూములు కోల్పోతున్న ఆదివాసీ రైతులమైన మేము గతంలో హెవీ వాటర్ ప్లాంట్, సీతమ్మ సాగర్,సింగరేణి,బి.టి.పి.యస్ ప్రాజెక్ట్ లలో భూములు కోల్పోయామని, ప్రభుత్వం మాకు ఎటువంటి ఉద్యోగాలను కల్పించలేదని, మరల మణుగూరు ఓపన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్ట్ లో మేము మా యొక్క మొత్తం వ్యవసాయ భూములను కోల్పోవుతున్నామని,ఆ భూములలో మేము తరతరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని,ఇప్పుడు ఆ వ్యవసాయ భుములను కోల్పోవుతున్నామని మాకు మెరుగైన పాకేజీ మరియు భూసేకరణ చట్టం ప్రకారం బి.టి.పి.యస్ లో కల్పించిన విధంగా కుటుంబంలో ఒకరికి సింగరేణి కంపెని నందు %చీజబౌ% ప్రకారం కనీస వేతనం చెల్లిస్తూ పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలని కొరగా అందుకు అధికారులు అందుకు ఒప్పుకోకపోవడంతో మూడుసార్లు గ్రామ సభను వ్యతిరేకిస్తూ మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు భూసేకరణకు నిరాకరించినామని తెలియజేసినారు. మరల తేది.11.07.2025న నాలుగోసారి తిర్లాపురం గ్రామంలో పెస గ్రామసభ నిర్వహిస్తూ ఆదివాసులు పెర్మనెంట్ ఉద్యోగం ఇవ్వకపోతే పెస గ్రామసభలు అనుమతి నిరాకరిస్తారని భావించిన అదికారులు ముందస్తుగానే పథకం ప్రకారం తిర్లాపురం గ్రామానికి సంబంధం లేని వ్యక్తులను తీసుకువచ్చి గ్రామసభ తీర్మానంలో సంతకం చేపించి మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టుకు పేసాగ్రామ సభ నందు అనుమతులు ఇస్తూ తీర్మానించినారని ప్రకటించినారు. అదే సమయంలో గ్రామ సభలో ఉన్న భూములు కోల్పోవుతున్న తిర్లాపురం ఆదివాసీలు రైతులు ఇది అన్యాయం అంటూ మా యొక్క అభ్యంతరాలు కూడా స్వీకరించకుండా మణుగూరు, ఇతర గ్రామాల నుండి గిరిజనేతలను తీసుకువచ్చి సంతకాలను చేపించి, పెసా నిబంధనలను ఉల్లంఘిస్తూ తీర్మానం చేసినారని,ఇట్టి తీర్మానం చెల్లదని ఇది చట్టానికి మరియు ఏజెన్సీ ప్రాంత నియమ నిబంధనలకు విరుద్ధమని తెలుపుతూ నిరసనకు దిగిన సమయంలో భూసేకరణ అధికారి పోలీసుల సహకారంతో మమ్ములను బయటికి పంపించి అక్కడి నుంచి వెళ్లిపోయారని. ఇట్టి విషయమై తిర్లపురం గ్రామానికి సంబంధించిన 73 మంది రైతులు హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని తెలిపినారు. భూసేకరణ అదికారి అక్రమంగా సింగరేణి సంస్థకు మా ఆదివాసీల భూములు అక్రమంగా అప్పగించేదుకు మరియు ఆదివాసీ భూనిర్వాసితులకు భూ సేకరణ చట్టం ప్రకారం రావలసిన మెరుగైన నష్ట పరిహారం మరియు పర్మనెంట్ ఉద్యోగం రాకుండా అడ్డుకునేదుకు భూసేకరణ అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నకిలీ తీర్మాన పత్రాలను సృష్టించి ఉన్నత అధికారులకు మరియు హైకోర్టు కు సమర్పించినారని, వాస్తవంగా తిర్లాపురం పంచాయతీ గ్రామ కార్యదర్శి వారు ఇచ్చిన గ్రామ సభ తీర్మానంలో కేవలం 182 మంది తేది.11.07.2025 న హాజరై సంతకాలను చేసినారని సమాచారం ఇచ్చినారు. కాని భూసేకరణ అధికారి వద్ద 220 మంది తేది. 11.07.2025 న జరిగిన పెస గ్రామ సభలో హాజరై తీర్మానాన్ని అమోదించినారని మరియు గ్రామ పంచాయతి తిర్లాపురం కార్యాలయంలో ఉన్న తీర్మానం మరియు భూ సేకరణ అదికారి సమర్పించిన తీర్మానాలలో చేతి రాతలు కుడా వేరుగా ఉన్నాయని ఇట్టి నకలీ పత్రాలు భూ సేకరణ అదికారి హై కోర్టు కి మరియు జిల్లా కలెక్టర్ కి సమర్పిస్తూ వారిని తప్పుదోవ పట్టిస్తూ నకలీ తీర్మాన పత్రాలను సృష్టించినారని తెలుపుతూ ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఏ భద్రాచలం, మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ రెవెన్యూ, సిసిఎల్ఏ కమిషనర్ లకు ఫిర్యాదు చేయడం జరిగిందని. కావున జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సింగరేణి అదికారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ షెడ్యూల్ ప్రాంత చట్టాలను ఉల్లంఘిస్తూ ఆదివాసి భూ నిర్వాసితులకు అన్యాయం చేస్తున్న భూసేకరణ అధికారి, మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్ట్, మరియు స్పెషల్ డిప్యుటి కలెక్టర్ పాల్వంచ వారిని మరియు నకలీ పత్రాలను సృష్టించుటకు సహకరించిన అదికారులను తక్షణమే విధులనుండి తొలగించి, భూసేకరణలో పారదర్శకత పాటించి ఆదివాసులకు చట్టపరంగా వచ్చే అన్ని ప్రయోజనాలను చేకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ల్యాండ్ లుజర్స్ అసోసియేషన్ అద్యక్షుడు కోడి నాగరాజు, ఉపాద్యక్షుడు సోడే రవి కుమార్, కార్యదర్శి కుంజ ఆనంద్, తిర్లాపురం గ్రామ పెద్దలు కుంజ వెంకటేశ్వర్లు, సోయం నాగేశ్వర రావు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆనాటి హామీలు అమలు ఏది?

**పరిసర గ్రామాల అభివృద్ధి ఎక్కడ?**

**కాలుష్య నివారణకు చర్యలేవ?**

**చిక్కుడు కుంట గ్రామంలోని ప్రజల కోసం భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యం ఏర్పాటు చేసిన మంచినీళ్ల ట్యాంక్ మూడునాళ్ల ముచ్చటే అయింది అంటున్న ప్రజలు**

**భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రభావిత ప్రాంతమైన చిక్కుడు కుంట గ్రామంలోని ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు ఇవ్వలేని దుస్థితిలో భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యం ఉంది**

**భద్రాద్రి పవర్ ప్లాంట్ నుంచి వెలువడే బూడిద తో చిక్కుడు కుంట గ్రామంలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నాం అని ప్రజలు వాళ్ళ భాధలు వెలిబుచ్చారు**

**భద్రాద్రి పవర్ ప్లాంట్ పుణ్యమా అని మణుగూరు నుంచి ఏటూరి నాగారం రోడ్డు మీద తిరగాలి అంటే నరకమే ఇంటినుంచి బయటకు వెళ్ళితే ఇంటికి తిరిగి వచ్చే వరకు గ్యారంటీ లేదు అంటున్న ప్రజలు**

**చిక్కుడు కుంట గ్రామం భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రభావిత ప్రాంతమని పేరుకు మాత్రమే తప్ప ఒక రోడ్డు సక్కగుండదు, గ్రామంలోని వీధి దీపాలు సక్కగా వెలిగిన పాపాన పోలేదు అంటే అతిశయోక్తి కాదు, సరైన డ్రైనేజీ వ్యవస్థ లేదు అంటున్న ప్రజలు**

**భద్రాద్రి పవర్ ప్లాంట్ కొసం చిక్కుడు కుంట గ్రామంలోని ప్రజలు గ్రామంలోని భూములు, గుడి, సర్వం దానం చేస్తే భద్రాద్రి పవర్ ప్లాంట్ యాజమాన్యం మాకు అన్యాయం చేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు**

**సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె రవి**



**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మండలం భద్రాద్రి పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని, కాలుష్య నివారణకు ప్లాంట్ యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని, సామాజిక కార్యకర్త న్యాయవాది కర్నె రవి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని చిక్కుడు కుంట గ్రామాన్ని సందర్శించి, ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రవి మాట్లాడారు. చిక్కుడు గుంట గ్రామం వద్ద పవర్ ప్లాంట్ జనావాసాలకు చాలా దగ్గరగా ఉందని, ప్లాంట్ నుండి వెలువడుతున్న బూడిద కారణంగా కాలుష్యం బారినపడుతున్నామని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారని తెలిపారు. వాయు కాలుష్యం, జల కాలుష్యాలతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాంట్ యాజమాన్యం ఆనాడు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు పరచాలన్నారు. తక్షణమే సిఎస్ఆర్ నిధుల ద్వారా పరిసర గ్రామాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభావిత గ్రామాలలో శుద్ధజల ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రతి నెలా గ్రామాల్లో ఉచితంగా వైద్యశిబిరాలు నిర్వహించాలన్నారు. బి టి పి ఎస్ యాజమాన్యం సామాజిక బాధ్యతలో భాగంగా గ్రామాల్లో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలని, అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. కాలుష్య నియంత్రణ అధికారులు గ్రామాలలో పర్యటించి కాలుష్య కరకాలను గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. మరోవైపు ఆర్ అండ్ బి ప్రధాన రహదారిని అభివృద్ధి పరచాలని, రోడ్లకు ఇరువైపులా విరివిగా మొక్కలు నాటాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పట్టణంలో ఘనంగా కింగ్ నాగార్జున జన్మదిన వేడుకలు

**సామాన్యుడి అస్త్రం జమ్మికుంట :** యువ సామ్రాట్ అక్కినేని నాగార్జున 66వ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ థియేటర్లో డాన్ రమేష్ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, యువ సామ్రాట్ అక్కినేని నాగార్జునకు వీరాభిమాని అయిన డాన్ రమేష్ మాట్లాడుతూ, సినిమా ఇండస్ట్రీలో నూతన డైరెక్టర్లను ప్రోత్సహించడంలో అక్కినేని నాగార్జున ముందు ఉంటాడని అలాగే రానున్న రోజుల్లో మంచి సినిమాల్లో నటిస్తూ గొప్ప పేరు ప్రతిష్టలు పొందాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాల్లో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్జున ఫ్యాన్స్ డాన్ రమేష్, వి6 అంజి, అన్నపూర్ణ థియేటర్ మేనేజర్ తాటిపల్లి సునీల్ కుమార్, ఎ ఎల్కపల్లి రాజేష్, రామంచ శ్రీకాంత్,



పొన్నగంటి సురేష్, కుమార్, ప్రశాంత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## దోడి ఆకలిని తీరుస్తున్న పి.ఎస్.కే ఫౌండేషన్




**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** జమ్మికుంట పట్టణంలో 2 నెలల క్రితం స్థాపించి దాదాపు 10000 మంది ఆకలితో అలమటిస్తున్న నిరుపేదల ఆకలిని తీర్చిన పి.ఎస్.కే ఫౌండేషన్ జమ్మికుంట పట్టణానికి చెందిన పొనగంటి సాత్విక్ పటేల్ తన తండ్రి జన్మదినం సందర్భంగా పేదవాడి ఆకలి తీర్చాలనే సదుద్దేశం తో పి.ఎస్.కే ఫౌండేషన్ స్థాపించారు . నీరు పెదాల ఆకలి తీరుస్తూ మరియు నిరుపేద విద్యార్థులకు సైతం అండగా నిలుస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రజల మన్ననలు పొందుతూన్నారు .కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో గత రెండు నెలల క్రితం తన తండ్రి పొన్నగంటి సంపత్ జమ్మికుంట సహకార సంఘం చైర్మన్ జన్మదినం సందర్భంగా తన కుమారుడు పొన్నగంటి సాత్విక్ పటేల్ నిరుపేద కుటుంబాల ఆకలి తీర్చడమే ముఖ్య ఉద్దేశంగా భావించి అలాగే నిరుపేద విద్యార్థులకు అండగా నిలవాలని ఒక దృఢ సంకల్పంతో పిఎస్కే ఫౌండేషన్ ని నిర్మించారు. పిఎస్కే ఫౌండేషన్ నిర్మించి రెండు నెలల లోపే దాదాపు పదివేల మంది పైచిలుకు ఆకలితో అలమటిస్తున్న నిరుపేదలకు ఆకలిని తీరుస్తూ అలాగే నిరుపేద విద్యార్థులకు బుక్స్ బ్యాగ్స్ తదితర సామాగ్రిని అందిస్తూ కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రజలు,నాయకుల నుంచి సేవగుణవంతుడు అని పేరును సంపాదించుకున్నారు . పి ఎస్ కే ఫౌండేషన్ ద్వారా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కరీంనగర్ జిల్లా ప్రజానీకానికి పిఎస్కే ఫౌండేషన్ చైర్మన్ పొన్నగంటి సాత్విక్ పటేల్ పత్రిక ప్రకటనలో తెలుపుతూ మీ జీవితంలో ఎన్నో రూపాయలను ఖర్చు చేస్తూ ఎన్నో రకాల విలాసవంతమైన జీవితాలను గడుపుతూ మీ నిజ జీవితంలో ఎంతో కొంత సమయం వృధా చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు ఆ సమయంలో ఒక నిరుపేద కుటుంబాన్ని కడుపు నింపే విధంగా అలాగే ఒక నిరుపేద విద్యార్థికి ఉన్నతమైన విద్యను అందించి ఒక కొత్త భవిష్యత్తును అందించే విధంగా పిఎస్కే ఫౌండేషన్ పనిచేస్తుందని దానికి జిల్లా వ్యాప్తంగా అందరి సహాయ సహకారాలు ఉండాలని మీ ఇంట్లో ఎలాంటి శుభకార్యాలు ఉన్న జ్ఞాపకార్థాలు ఉన్న మా పిఎస్కే ఫౌండేషన్ సంప్రదిస్తే మీ యొక్క శుభకార్యాలు మీ యొక్క పేరుతో ఒక కుటుంబానికి కడుపు నింపిన వారవుతారని ఒక పేదవాడి జీవితానికి వెలుగులు నింపిన వారు అవుతారని పిఎస్కే ఫౌండేషన్ చైర్మన్ కొనగంటి సాత్విక్ పటేల్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రంలో యూరియా పాపం బిజెపిదే

**రైతులను అన్ని రకాలుగా ఆదుకుంటాం**

**పంట నష్ట అంచనాలో అధికార యంత్రాంగం**

**- డిసిసి అధ్యక్షులు తూకుంట నర్సారెడ్డి**



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** రాష్ట్రంలో యూరియా పాపం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనిని, సాగుకు సరిపడా యూరియాను కేటాయించకుండా ప్రధాని నరేంద్ర మోడీ అన్నదాతల ఉసురుపోసుకుంటున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు నర్సారెడ్డి విమర్శించారు. శుక్రవారం గజ్వేల్ మండలంలోని వివిధ గ్రామాల చెరువులు, కుంటలను పరిశీలించారు. సింగాటంలో బాధితులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బెజుగామ చెరువుకు గండి పడకుండా కాపాడిన గ్రామస్తులను ఆయన అభినందించారు. అల్పపీడన ప్రభావంతో పడిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పంట నష్ట అంచనాలో అధికార యంత్రాంగం నిమగ్నమైందని చెప్పారు. సాగు సరిపడా యూరియా కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు కేంద్రం వద్ద మొరపెట్టుకున్నప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే యూరియాపై ఇక్కడి కేంద్ర మంత్రులు పట్టించుకోకపోవడం లేదని, అంతే కాకుండా రైతులపై కక్ష గట్టి రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నట్లు ఎద్దేవా చేశారు. రైతులు పడుతున్న ఇబ్బందులు, యూరియా సమస్య పరిష్కారానికి సహకరించాల్సిన బిఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్ష బీభత్స ప్రాంతాలను మంత్రులతో కలిసి పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బాధితులను ఆదుకోవడానికి హామీ ఇచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మండల పార్టీలు బాధ్యుడు సుఖేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు ఆజార్, నాయకులు కర్ణాకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, నక్క రాములు శివారెడ్డి, లింగారెడ్డి, ఉడెం శ్రీనివాస్ రెడ్డి, అజ్గర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన అనిల్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** వరద ప్రభావిత ప్రాంత పర్యటనలో భాగంగా మెదక్ ఎస్పీ కార్యాలయంలో ప్రభుత్వ ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడానికి విచ్చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ నీ మర్యాదపూర్వకంగా కలిసిన సిద్దిపేట జిల్లా యువజన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చెట్టిపల్లి అనిల్ రెడ్డి..పంట నష్టం ,ఆస్తి నష్టం జరిగిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని,భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు..ముఖ్యమంత్రిని కలిసిన వారిలో వెంకటేష్ యాదవ్, నందకుమార్, శశిభూషణ్ రెడ్డి,రాజు యాదవ్ తదితరులున్నారు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఎసిపి జి. శ్రీనివాస్



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** జమ్మికుంట లో గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన ఏర్పాట్లను పగడ్బందీగా చేపడుతున్నామని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి అన్నారు. శుక్రవారం జమ్మికుంట నాయిని చెరువును సందర్శించి ఏర్పాట్లను ఏసిపి శ్రీనివాస్ జి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిమజ్జనం పాయింట్ల వద్ద రక్షణ కంచెలు, లైటింగ్, పెద్ద క్రేన్లు, చిన్న క్రేన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు.ప్రతి ఘాట్ వద్ద పోలీస్, మున్సిపల్ సిబ్బంది, గజఈతగాల్లతో పాటు వాటంటీర్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని సూచించారు.నిమజ్జన కార్యక్రమం నిర్వహించే ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు,పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ ,మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్, ఎస్సై నాగరాజు, మున్సిపల్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామాలయం స్థలం కబ్జా






**కబ్జా చేసి రెడ్డి స్వీట్ స్టాల్ పెట్టారు**

**దేవుడు భూమి 5 నారా సెంట్లుగా గుర్తించిన అధికారులు**

**వారం రోజుల్లో ఖాళీ చేయాలని రెడ్డి స్వీట్ కొట్టు యాజమాన్యానికి నోటీసులు జారీ చేసిన అధికారులు**

**సామాన్యుడి అస్త్రం సీతానగరం:** మండలంలో సీతానగరం స్థానిక సెంటర్లో రామాలయం స్థానాన్ని కబ్జా చేసి రెడ్డి స్వీట్స్ స్టాలు పెట్టినట్లు పంచాయతీ అధికారులు గుర్తించడం జరిగిందని సీతానగరం పంచాయతీ సెక్రెటరీ నాగరత్నం సామాన్యుడి అస్త్రం పేపర్ వివరణ కోరగా వివరణ ఇచ్చారు. వివరాలు ప్రకారం గత కొన్ని రోజులుగా రామాలయం స్థలంలో గుడి కనబడకుండా భారీ స్థాయిలో రెడ్డి స్వీట్ స్టాల్ కొట్టు పెట్టడం జరిగింది. ఈ కొట్టు పెట్టిన గానుండి రామభక్తులు రామాలయం స్థలాన్ని కబ్జా చేసి పెట్టారనీ భక్తులు ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అలాగే షాపు వేదిట ధర్నా కూడా చేయడం జరిగింది. అయినా షాపు యాజమాన్యం స్థానికుల నాయకుల బలంతో అక్కడనుండి షాపు తీయకుండా యధావిధిగా కొనసాగించడం జరుగుతుంది. రాముడి వారి గుడి ఎదురుగా పందిరి వేసే స్థలంలో కబ్జా చేసి భారీ స్థాయిలో స్వీట్ షాపు పెట్టడం జరిగింది. రామ భక్తులు ధర్నా చేయడంతో విషయం స్థానిక అధికారులు దృష్టికి వెళ్లడంతో స్థానిక ఎమ్మార్వో .ఎంపీడీవో ఆదేశాల మేరకు పంచాయతీ సెక్రెటరీ నాగరత్నం 19వ తారీఖున షాపు యాజమాన్యానికి వారం రోజుల్లో ఇక్కడ నుండి షాపు తీసేయాలని నోటీసులో జారీ చేయడం జరిగిందని రామాలయం స్థలం 5 నారా సెంట్లుగా గుర్తించడం జరిగిందని రామాలయం స్థలంలో షాపు కట్టడం సరికాదని వారం రోజుల్లో తీయకపోతే చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందని సెక్రెటరీ నాగరత్నం సామాన్యుడి అస్త్రం పేపర్ కు తెలియజేశారు. హిందువులు పవిత్రంగా కొలిచే శ్రీ రాముడు స్థలం కబ్జా చేయడం పైన ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తక్షణమే తీసుకోవాలని హిందువులు కోరుతున్నారు.

**అధికారులు ఆదేశాల మేరకు వారం రోజుల్లో స్వీటు స్టాలు తీసేయాలి**

ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు నోటీసులు ఇచ్చి ఐదు రోజులు జరిగిందని మరో మూడు రోజుల్లో అక్కడనుండి రెడ్డి స్వీట్ స్టాల్ తీసేస్తారా రాముడు స్థలంలో కొనసాగిస్తారా అనేది తర్వాత భాగంలో పేపర్లో చూద్దాం.?

# కనీస వేతనం ఇరవై ఆరు వేల రూపాయలకు పెంచాలి

**పరిశ్రమల్లో కార్మిక చట్టాలు అమలు చేయాలి.**

**గజ్వేల్ లేబర్ కార్యాలయం ముందు ధర్నా**

**సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య**




**సామాన్యుడి అస్త్రం గజ్వేల్ :** పరిశ్రమలో కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయం చేయాలని, కాల పరిమితి ముగిసిన జీవోలను సవరించాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గజ్వేల్ కార్మిక శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కార్మిక శాఖ అధికారి జ్యోతికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ పరిశ్రమలో కనీస వేతనాలు అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. 250 రూపాయల నుంచి 350 రూపాయల వరకు మాత్రమే వేతనాలు ఇస్తూ శ్రమదోపిడికి పాల్పడటం జరుగుతుందని అన్నారు. సుమతి కావేరి గంగా కావేరి ప్రసాద్ సీడ్స్ నోవా నూజివీడు సీడ్స్ విఎంజె క్వాలిటీ ప్రొడక్ట్స్ తదితర పరిశ్రమల్లో కనీస వేతనాలు, ఈ ఎస్ ఐ పి ఎఫ్ బోనస్ గ్రాడ్యుటీ చట్టపరమైన సౌకర్యాలు అమలు చేయడం లేదని, వి ఎం జె క్వాలిటీ ప్రొడక్ట్స్ పరిశ్రమలో 12 గంటల పని విధానం అమలు జరుపుతూ చల్లటి వాతావరణం లో కనీసం చాయ్ కూడా ఇవ్వడం లేదని కార్మికులను బానిసలుగా మార్చి వ్యవహరించడం జరుగుతుందని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస పరమైన వేతనాలు ఇవ్వడం లేదని, గత మూడు నెలలుగా కొన్ని కాంట్రాక్టు జీతాలు ఇవ్వలేదని అన్నారు పరిశ్రమ యజమాన్యం తీవ్రమైన దోపిడికి పాల్పడుతుందని తెలిపారు. కార్మిక శాఖ, ఫ్యాక్టరీ తనిఖీల శాఖ అధికారుల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నాయని పరిశ్రమలో కనీస భద్రతా ప్రమాణాలు పాటించడం లేదని గాలి వెలుతురు మరుగుదొడ్ల సౌకర్యం షోలు మాస్కులు ఇవ్వడం లేదని ఇష్టానుసారంగా కార్మికులతో పనిచేయడం జరుగుతుందని విమర్శించారు. కార్మికుల భద్రత గాలికి వదిలేసాయని అన్నారు ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించాలని లేనిచో సిఐటియు ఆధ్వర్యంలో ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి, రంగారెడ్డి మల్లేష్ రాజు వెంకట్రావు చంద్రశేఖర్ రెడ్డి కనుకయ్య రమేష్ ప్రవీణ్ రాజు సురేష్ రాజగోపాల్ శ్రీనివాస్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి తిమింగలాన్ని పట్టుకున్న ఏసీబీ అధికారులు

**20000 లంచం డిమాండ్ చేసిన చల్లూరు పంచాయతీ కార్యదర్శి నాగరాజు .**

**చల్లూరు గ్రామస్థులను గతంలోనూ తీవ్ర వేధింపులకు గురిచేసిన కార్యదర్శి నాగరాజు.**

**పక్క ప్రణాళికతో అడ్డంగా దొరకబట్టిన ఏసీబీ అధికారులు .**

**కార్యదర్శి నాగరాజు ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో గ్రామస్థులు పంచాయతీ కార్యాలయం ముందు భాణసంచలు కలుస్తూ సంబరాలు.**




**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి కుంభం నాగరాజు లంచం తీసుకుంటూ ఏసీబీ బృందానికి రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. ఇంటి నిర్మాణానికి హౌస్ నెంబర్ ఇవ్వాలంటే 20 వేల రూపాయలు లంచం కావాలని బాధితుడిని డిమాండ్ చేశాడు. వెంటనే బాధితుడు ఏసీబీ అధికారులని ఆశ్రయించడంతో, డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శిపై ఉచ్చుపన్నిన ఏసీబీ బృందం డబ్బులు స్వీకరిస్తున్న సమయంలోనే దాడి చేసి అరెస్టు చేసింది. లంచం అడిగినా వెంటనే ఫిర్యాదు చేయండి ఏసీబీ. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే 1064 నెంబర్కి సమాచారం అందించాలి. ఫిర్యాదు దారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయి అని ఏసీబీ డీఎస్పీ విజయ్కుమార్ స్పష్టం చేశారు. కార్యదర్శి నాగరాజు గతంలో మంజూరు చేసిన ఇంటి నెంబర్లకు సంబంధించి, పర్మిషన్ల గురించి పూర్తి విచారణ జరిపించడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలో టపాసులు కాల్చి సంబరాలు : కార్యదర్శి నాగరాజు ఏసీబీకి పట్టుబడిన విషయం తెలిసిన వెంటనే గ్రామస్తులు పంచాయతీ కార్యాలయం వద్దకు చేరుకొని ఆయన కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎసిబి అధికారులు నాగరాజుకు సంబంధించిన వివరాలు చెబుతున్నప్పుడు కూడా చప్పట్లు కొడుతూ హర్షం వ్యక్తం చేసి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీన్ని బట్టి చూస్తే కార్యదర్శి నాగరాజు గ్రామస్తులను ఎంత పెద్ద ఎత్తున వేధింపులకు గురిచేసాడు అర్థం చేసుకోవచ్చని పలువురు గుసగుసలాడడం కోసం మెరుపు.

## నాగంపేట గ్రామ ప్రజలకు తప్పని తిప్పలు స్పందించని అధికారులు



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** జమ్మికుంట మండలం నాగంపేట గ్రామంలో అభివృద్ధి పనులు ఎట్టకేలకు పట్టించుకునే నాధుడు లేని పారిశుద్ధ్య విషయంలో డ్రైనేజీ కాలువలు నీటి సరఫరా గేటు బాలు లీకేజీ ఉన్నందున నీరు నిలువ ఉండి చెత్త చెదారం జామై ఈగల దోమల వలన డెంగు మలేరియా వాదులు వచ్చే అవకాశాలు ఉన్నందున గ్రామ అధికారి మండల ఎంపీ ఓ గారికి ఎంపీడీవో గార్లకు పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని గ్రామపంచాయతీలో నిధులు లేవని తెలుపుతున్నారు మరి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి మేకల అంగడి డబ్బులు జీబీ ఫండ్స్ ఎటుపోతున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు అదేవిధంగా నాగం పేట నుండి రాచపల్లికి వెళ్లే గ్రామ మధ్యలో ఆర్ అండ్ బి రోడ్డు గుంతలు పడి వరద నీరు నిల్వ ఉన్నందున రాకపోక గ్రామాల నుంచి వచ్చే వాహన ప్రయాణికులకు యాక్సిడెంట్లు అయ్యే ప్రమాదాలు ఉన్నందున సంబంధిత ఆర్ అండ్ బి ఏ ఈ డి గార్లకు ఎన్నిసార్లు స్పందించిన పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పంజాల అశోక్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచేపల్లి మహేందర్ లు యొక్క మా గ్రామపంచాయతీ పనులను ప్రభుత్వ అధికారులు పట్టించుకోని ప్రజల సమస్యలను తీర్చాలని వేడుకుంటున్న.

## వర్షానికి చెదిరిపోయిన రహదారి

**గుంతల మయంగా మారిన చెన్నారెడ్డి గూడా, చెగిరెడ్డి ఘనపూర్ రహదారి**

**తక్షణమే మరమ్మతులు చేపట్టాలి.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్..**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** చౌదర్ గూడా మండలం చేన్నారెడ్డి గూడ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ వెళ్లే ప్రధాన రహదారి, మరొకచోట జాకారం నుంచి గుంజలపాడు, ఎల్కగూడెం, నుంచి పద్మారం, లల్వాడు నుంచి తుమ్మలపల్లి, కొందుర్గ్ మండల వేనికిర్యాల రహదారి కూడా వర్ష ప్రభావానికి తీవ్రంగా దెబ్బతింది. గడిచిన పది రోజులుగా ఈ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు ఆగిపోవడంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఈ సమస్యపై అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గుంతల కారణంగా బస్సులు నిలిపి వేయబడ్డాయని స్పష్టం చేస్తున్నారు . వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.ఇక బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... రోడ్డుపై తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారింది. అందుకే అధికారులు రాకపోకలు నిలిపివేయమని ఆదేశించారు. రోడ్డు సరిగా మరమ్మతులు చేస్తే మళ్లీ బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు.

## గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

**పూజలో పాల్గొన్న సిఐ విజయకుమార్, జర్నలిస్ట్ కేపీ**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో గణేష్ పూజ**



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని షాద్ నగర్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి) లక్ష్మీనారాయణ కోరారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కార్యాలయంలో గణేష్ పూజకు ఆయనతోపాటు పట్టణ సీఐ విజయకుమార్, జర్నలిస్ట్ కేపీ, కాంగ్రెస్ యువ నాయకులు గోటిక గోపాల్ రెడ్డి, భరత్ సింహారెడ్డి, జర్నలిస్ట్ ప్రవీణ్ యాదవ్, చౌలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకులు మధు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత ప్రత్యేక కార్యదర్శి నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి అతిథులకు స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం వారిని శాలువాలతో సన్మానించి గణేష్ జ్ఞాపికలను మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత సింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మధు, మల్కాపురం, ప్లేట్ల మురళి, నవీన్ రెడ్డి ప్లేట్ల బాలు ప్రవీణ్ యాదవ్ మల్లేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు చెబితే, డబ్బులు ఇవ్వండి అభివృద్ధి చేస్తాం.

..జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అనుచిత వ్యాఖ్యలు



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు గత మూడు నెలలుగా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో చర్యలు చేపట్టాలని వివిధ రూపాల్లో నిరసన తెలిపిన మున్సిపల్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించి, నిన్న ఉదయం రెండు గంటల వర్షానికి అంబేద్కర్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలలో కొన్ని ఇళ్ళలోకి వరదనీరు చేరుతుంటే వరద ముంపు భాదితులు ఫోన్ చేసిన కమిషనర్ లిఫ్ట్ చేయలేదని, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు దృష్టికి భాదితులు తీసుకురాగా, స్పందించి కమిషనర్ కి ఫోన్ చేస్తే స్పందించలేదని, వరద ముంపు భాదితులు పెట్టిన వీడియోలు వివిధ ప్రెస్ గ్రూపులో కొలకాని రాజు పోస్ట్ చేయగా, ఆ వీడియో చూసిన కమిషనర్ బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు కి ఫోన్ చేసి నిర్లక్ష్యంగా మాట్లాడుతూ, నువ్వు డబ్బులు ఇవ్వు అభివృద్ధి చేస్తా అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేసి ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కమిషనర్ బయటకు వచ్చి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఈసందర్భంగా పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ గత సంవత్సరం, ఈ సంవత్సరానికి ముందే రెండు సంవత్సరాల పన్ను వసూలు చేసి రాష్ట్రంలోనే పన్ను వసూలు లో మొదటి స్థానంలో నిలిచిందని, మూడు కోట్ల రూపాయలు పారితోషికం తీసుకున్న అని గొప్పలు చెప్పుకొంటున్న కమిషనర్ గారు, ఈ మూడు నెలలుగా ఒక్క రూపాయి కేటాయించి కొత్తగా కాలువలు నిర్మించ లేరా, వరద ముంపు ప్రాంతాల్లో అభివృద్ధి చేయడం నీకు ఇష్టం లేదా, లేక కమిషన్లు వచ్చే పనులే చేస్తారా అని నిలదీసారు, నిన్న మీరు ఫోన్ లో డబ్బులు ఇవ్వు పనులు చేస్తా అని అడగడం, నువ్వు అధికారివా, లేకా రాజకీయ నాయకుడివా అని ఎద్దేవా చేశారు, నీకు అభివృద్ధి పనులు కావాలంటే ఆఫీసులో కూర్చోవడం కాదు, ప్రభుత్వం ద్రుష్టి కి తీసుకు పోవాలని కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్న గారిని కలిసి నిధులు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు, ఇప్పటికైనా ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ఇంకా ప్రజలను కలుపుకుని ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు, ఈకార్యక్రమంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, రమా రెడ్డి, దొంతుల రాజ్ కుమార్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, బచ్చు శివన్న, మోతె స్వామి, ఇటుకాల స్వరూప, నిరుపరాణి, కనుమల్ల లక్ష్మి, రాచపల్లి ప్రశాంత్, బూరుగుపల్లి రాము, శనిగరపు రవి, విజిగిరి రవిందర్, శ్రీవర్తి ప్రవీణ్, మురికి మహేష్, యాంసాని సమ్మయ్య, కురిమిల్ల అశోక్, ఆకుల పోచయ్య, మ్యాదరి శంకర్, విజేందర్, మంథని అశోక్, గుర్రం పరుశురాములు పాల్గొన్నారు.

# శ్వాసకోశ వ్యాధులతో మృత్యువాత పడుతున్న ప్రజలు

భయభ్రాంతులకు గురవుతున్న రాజుపేట జనం

సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి బలైపోతున్న గ్రామ ప్రజలు

సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య





**సామాన్యుడి అస్త్రం మణుగూరు :** మణుగూరు మున్సిపాలిటీ ప్రాంత పరిధిలోని రాజుపేట గ్రామ ప్రజలు శ్వాస కోస వ్యాధులతో, ఇతర జబ్బులతో ప్రజలు మృత్యువాత పడుతున్నారని, సింగరేణి అధికారుల నిర్లక్ష్యానికి బలైపోతున్నారని సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మండిపడ్డారు. శుక్రవారం సిపిఐఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రాజుపేట గ్రామాన్ని సందర్శించి వీధి వీధినా తిరిగి అక్కడ సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని బాధిత ప్రజలతో మాట్లాడారు. పీకే వన్ సింగరేణి బొగ్గు గని ప్రారంభించి గత 50 సంవత్సరాలు అవుతుందని అదే ప్రాంతంలో సింగరేణి బొగ్గు గని ప్రారంభానికి ముందే ఆ ప్రాంతంలో రాజుపేట గ్రామం 20 సంవత్సరాల క్రితమే గ్రామ నిర్మాణం జరిగి ఉందని ఆయన అన్నారు. నాటి నుండి నేటి వరకు సింగరేణి బొగ్గు గనుల వలన ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటీవల కాలంలో మల్లెపల్లి ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రారంభించి అందులో బొగ్గు బ్లాస్టింగ్ లు చేయడం వలన ఆ గ్రామంలోని సుమారుగా 120 ఇండ్లు పూర్తిస్థాయిలో బ్లాస్టింగ్లకు గురై ఇండ్లు బీటలు బారుతున్నాయని, కొన్నిఇండ్లు గోడలు కూలిపోయిన దుస్థితిలో ఉన్నాయని, అనేక ఇల్లు స్థిధిలవస్థకు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లెపల్లి ఓపెన్ కాస్ట్ నుండి బొగ్గు లారీలు అతివేగంతో నడపడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, లారీల అతివేగం వలన గ్రామ ప్రధాన రహదారిలో అనేకమంది మృత్యువాత పడ్డారని ఆయన మండిపడ్డారు. బొగ్గు లారీల రవాణా వలన దుమ్ము ధూళి ఇళ్లపై పడుతుందని దానివలన ఇండ్లలో ఉన్న వివిధ రకాల పండ్ల చెట్లు మరియు కరివేపాకు చెట్లపై దుమ్ము,ధూళి చేరడంతో పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో కనీస సౌకర్యాలు కూడా లేనటువంటి పరిస్థితి ఉందని అన్నారు. అంతర్గత రహదారులు డ్రైనేజీ కాలువలు లేవని కనీసం వీధి దీపాలు కూడా లేకపోవడంతో గ్రామం మొత్తం అంధకారంతో మగ్గుతుందని మండిపడ్డారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు దరిచేరడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామంలో అనేక సంవత్సరాల నుండి మున్సిపాలిటీ అధికారులు ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారే తప్ప గ్రామ అభివృద్ధికి తోడ్పడటం లేదని ఆరోపించారు. కొంతమందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయితే ఇక్కడ ఇళ్ల నిర్మాణం చేయవద్దని సింగరేణి అధికారులు అడ్డుకోవడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. ప్రమాదవశాత్తు గ్రామ ప్రజలకు ఏది జరిగిన సింగరేణి యాజమాన్యమే బాధ్యత వహించాలని ఆయన అన్నారు. రాజుపేట గ్రామ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో సిపిఐఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, సీనియర్ నాయకుడు నెల్లూరి నాగేశ్వరరావు, బొల్లం రాజు, సారిక మరియు గ్రామ ప్రజలు బాహు సింగ్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, నారాయణ, చైతన్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావిత ప్రాంతం 5వ ఇంక్లైన్ 43వ డివిజన్ సరైన రోడ్లు లేక అవస్థలు పడుతున్న కార్మిక కుటుంబాలు

- సింగరేణి సెక్టర్ -2 కమ్యూనిటీ హాల్ ను బ్యాంకెట్ హాల్ మార్చండి
- కమ్యూ నిటి హాల్ ముందు గల ఖాళీ స్థలం స్థానిక ప్రజల కొరకు పార్కు నిర్మించండి
- ఆర్జీ -1 జిఎం లలిత్ కుమార్ ను కోరిన మద్దెల దినేష్
- సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలను పరిశీలించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చిన జిఎం లలిత్ కుమార్



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** కోల్ బెల్ట్ ప్రాంతం ఆర్జీ -1 పరిధిలోని గోదావరిఖని లోని ఓసిపి -5 ప్రభావిత 43వ డివిజన్లో ప్రజలు కార్మికులు, కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ 43వ డివిజన్లో అనేక కార్మిక కుటుంబాలుస్థానిక ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలను ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ శుక్రవారం రోజున వివరించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతు ఓసిపి -5 ప్రభావిత ప్రాంతమైన 43వ డివిజన్లో డీ/టైప్ క్వార్ట్ లైన్లలో సరైన రోడ్లు లేక కార్మికుల కుటుంబాలు నాన అవస్థలు పడుతున్నారని ముఖ్యంగా సింగరేణి క్వార్టర్ లైన్ల ముందు వెనకాల రోడ్డు లేక అస్తవ్యస్తంగా తయారైనయని సెక్టర్-2 పరిధిలోని డి బి1339 నుండి 1354 గల క్వార్ట్ర వెనుకాల రోడ్డు నిర్మించాలని అదే విధంగా డీ-1355 నుండి 1368 గల క్వార్టర్ల ముందు మెయిన్ రోడ్డు వేయాలని అలాగే డీ-1362 నుండి 1384 గల క్వార్టర్ల వెనకాల రోడ్డు నిర్మించాలని మి ద్వారా అనేకసార్లు కోరామని గుర్తు చేసారు. అదే విధంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కూడా లేకపోవడంతో కార్మికుల కుటుంబాలు తివ్ర ఇబ్బందులకు గురవుతున్నారని జిఎం దృష్టికి తీసుకపోవడం జరిగిందన్నారు. అలాగే సింగరేణి సెక్టార్ - 2 కమ్యూనిటీ హాల్ పూర్తిగా చెడిపోయిందని ఖాళీగా ఉండటతో అసంఘిక శక్తులు పెట్రేగిపోతున్నారని దాని వాళ్ళ చుట్టూ ప్రక్కల గల కార్మికుల కుటుంబాలు తీవ్ర భయందోళనకు గురైతున్నారని, కావున దానిని అట్టి కమ్యూనిటి హాల్ని బ్యాంకెట్ హాల్ గా మారిస్తే పూర్వవైభవం తీసుకొచ్చి కార్మికుల కుటుంబాల సౌకర్యార్థం కోసం వివిధ రకాల వివాహాలకు, శుభాకార్యలకు ఉపయోగపడే విధంగా అమల్లోకి తీసుకురావాలని కొరమన్నారు. అదేవిధంగా సెక్టార్-2 కమ్యూనిటీ హాల్ ముందుగాల ఖాళీ స్థలంలో కార్మికుల కుటుంబాల సౌకర్యార్థం కొరకు పార్కు ఏర్పాటు చేయాలని అనేక సార్లు అధికారులకు విజ్ఞప్తి చేయడం జరుగుతున్నదని, పార్క్ నిర్మాణం చేసి అందులోనే వాకింగ్ ట్రాక్ ఓపెన్ జీమ్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగిందని, 43వ డివిజన్లో మరొక 20 సోలార్ లైట్లు మంజూరు చేయాలని అదే విధంగా, రెండు హ్యాండ్ బోరింగ్ లు మంజూరు చేయాలని జిఎం కోరడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఓసిపి-5 ప్రభావిత 43వ డివిజన్ ను సింగరేణి యాజమాన్యం దత్తత తీసుకొని కార్మికుల కుటుంబాల సౌకర్యార్థం కోసం అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలని 43వ డివిజన్ సింగరేణి యాజమాన్యం దత్తత తీసుకువాలని విజ్ఞప్తి చేశామాన్నారు. సానుకూలంగా స్పందించిన ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్ స్పందిస్తూ త్వరలో సమస్యలు పర్యవేక్షించి పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని దినేష్ తెలిపారు.

## ఘనంగా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘము 8 వ ఆవిర్భావ వేడుకలు

– ముఖ్య అతిధులుగా హాజరైన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**సామాన్యుడి అస్త్రం కరీంనగర్ :** మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ నేషనల్ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ వి జి ఆర్ నారగొని సర్దార్ సర్వాయిపాపన్న సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్ గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగొని బలరాజ్ గౌడ్ గాదగొని చక్రధర్ గౌడ్ వివిధ గౌడ సంఘాల నాయకులు గౌడ సోదరులకు 25 శాతం లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ ఇవ్వాలి పెండింగులో ఎక్సగ్రేషియా వెంటనే విడుదల చేయాలి హైదరాబాద్ లో ఉన్న కల్లు దుకాణాలపై ఉన్న నిషేధం ఎత్తివేయాలి. కల్తీ పేరుతో గౌడుల ఆత్మగౌరవం దెబ్బతిస్తున్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయిపాపన్న పెరు పెట్టాలి తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన గౌడ గీతా వృత్తిదారులు వివిధ రంగాల్లో గౌడుల సేవలు గుర్తించి సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు అందించి సత్కరించిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడసంఘము రాష్ట కమిటీ రాష్టంలో గత 2 సంవత్సరాలుగా 700 మంది కి పైగా గీతా వృత్తిదారులు ప్రమాదాలకు గురై కుటుంబాలు ఎదిరి చేస్తున్నాయని దాదాపు 13 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే నిధులు విడుదల చేయాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అలాగే గత ప్రభుత్వంలో గౌడులకు 15 శాతం లిక్కర్ షాపుల్లో రిజర్వేషన్ ఇచ్చామని ప్రస్తుత ప్రభుత్వం25 శాతం రిజర్వేషన్ ఇస్తామని మాట తప్పిందని వెంటనే అమలు చేయాలని జనగామ జిల్లాకు సర్వాయిపాపన్న పెరు పెట్టాలని కల్తీ పేరుతో కల్లు దుకాణాలు మూసివేయడం మంచిది కాదని గౌడ కులవృత్తిని దెబ్బ తీయాలని చూస్తున్నారని మన వృత్తిని కాపాడుకోవడానికి అందరం ఏకతాటిపై రావాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీతా వృత్తిదారునికి వెంటనే పింఛన్ మంజూరు చేయాలని సభనుదేశించి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అలాగే వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న గౌడ గీతావృత్తిదారులను గుర్తించి సర్దార్ సర్వాయిపాపన్న సేవ పురస్కారాలు అందించటం ప్రతిభను గుర్తించి అన్ని గౌడ సంఘాలను బీసీ సంఘాలను ఏకతాటిపై తీసుకువచ్చిన సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట కమిటీకి అభినందనలు తెలియజేస్తున్నానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట వ్యవస్థాపక అద్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్ సబాధ్యక్షత వహించగా రాష్ట అద్యక్షులు జోగు రవికుమార్ గౌడ్ రాష్ట ప్రధాన కార్యదర్శి పల్స సోమన్న గౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం భిక్షపతి గౌడ్ కోశాధికారి రేగటి నాగరాజు గౌడ్ గండి రంజిత్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు సోషల్ మీడియా కన్వీనర్ గణపతిరాజ్ గౌడ్ రాష్ట కమిటీ ముందుండి నడిపించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మీకోసమే నేనొచ్చాను..

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

స్థానిక సమరంలో విజయం సాధిద్దాం

విభేదాలు పక్కన పెట్టి విజయానికి కృషి చేద్దాం

కేశంపేట మండల కార్యకర్తలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** నా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు.. నన్ను గెలిపించేందుకు కంకణం కట్టుకొని రాత్రింబవళ్లు పోరాడారు.. నేను గెలిచా.. ఇప్పుడు మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటా.. ఏవైనా విభేదాలు ఉంటే వాటిని పక్కన పెట్టి విజయానికై కృషి చేద్దాం రండి.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కేశంపేట మండల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కేశంపేట మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వరప్ప ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపే అభ్యర్థులు విజయం సాధించే దిశగా ప్రణాళికను రూపొందిస్తామని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని చెప్పారు. నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చిన కార్యకర్తల కోసం తాను కూడా రాత్రింబవళ్లు గెలుపు కోసం కృషి చేసి మిమ్మల్ని గెలిపించే బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు. విడిపోతే చెడిపోతామని రాజకీయాలు ఎవరికి శాశ్వతం కావని అందరి మధ్య ఉండే స్నేహభావం ఆప్యాయత అభిమానం ఎంతో గొప్పగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీలో ఎంతో ఐక్యత ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో లేనిపోని రాజకీయాలకు బలి కావద్దని పార్టీ సూచించిన వ్యక్తులను శక్తులుగా మలిచి గెలిపించుకునే బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పార్టీ ప్రణాళికా బద్దంగా స్థానిక ఎన్నికల్లో ముందుకు సాగుతుందని సూచించారు. ఇలాంటి అనుమానాలు పెట్టుకోకుండా పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు నాయకులు ఐక్యతగా సమిష్టి కృషితో విజయాన్ని సొంతం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఇకపై స్థానిక సంస్థల కోసం ఎలా పనిచేయాలో కొన్ని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీఖాన్ బాబర్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, స్థానిక నాయకుడు శ్రీధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వీరేశం, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

బిజెపి రాష్ట్ర కార్య వర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్ :** షాద్ నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో డెంటల్ హాస్పిటల్ సద్గుణ, శివకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి సద్గుణ శివకృష్ణ దంపతులను అభినందించడం జరిగింది. షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరమేష్, రాజు నాయక్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రామసేతుకు జాతీయ హోదా

రామసేతువును జాతీయ వారసత్వ కట్టడంగా ప్రకటించాలన్న డిమాండ్‌పై సుప్రీంకోర్టు కీలక ముందడుగు వేసింది. ఈ అంశంపై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నిర్దిష్ట సమయంలోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ స్వామి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) డైరెక్టర్, ఏఎస్ఐ తమిళనాడు ప్రాంతీయ డైరెక్టర్ ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. స్వామి తరఫున సీనియర్ న్యాయవాది విభా దత్తా మఖిజా, న్యాయవాది సత్య సబర్వాల్ వాదనలు వినిపించారు. రామసేతువును జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించే విషయంలో తన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రామసేతువుకు సంబంధించిన మతపరమైన, చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి, దాని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఈ విషయంపై గత ఏడాది జనవరిలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వానికి మరిన్ని పత్రాలు సమర్పించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో, మే 13న మళ్లీ కేంద్ర సాంస్కృతిక మంత్రికి విజ్ఞప్తి చేసి, తాజాగా సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు.

## జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలి

-మొదటిపేజీ తరువాయి

ఝార?ండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

## సీఎం సహాయ నిధికి సందీప్ రెడ్డి విరాళం.. వాళ్లపై విమర్శలు

-మొదటిపేజీ తరువాయి

అందించారు. రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సాయం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. కుండపోతగా కురిసిన వర్షంతో కామారెడ్డి జిల్లా అతలాకుతలమైంది. కామారెడ్డి పట్టణం చిగురుటాకులా వణికిపోయింది. రాష్ట్రంలో ఇంత జరుగుతున్నా టాలీవుడ్ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటన జరిగితే కోట్ల రూపాయలు ఇచ్చే టాలీవుడ్ సెలబ్రిటీలు ఇప్పుడు తెలంగాణ విషయంలో ఎందుకు మౌనంగా ఉన్నారంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ బిడ్డలకు ఆపద వస్తే స్పందించరా అంటూ కామెంట్లతో విరుచుకుపడుతున్నారు. వరంగల్‌కు చెందిన సందీప్‌రెడ్డి వంగా చేసిన సాయంతో అయినా మరికొందరు ముందుకు వస్తారని నెటిజన్లు ఆశిస్తున్నారు.

## త్వరలోనే అన్ని జిల్లాలకు యూరియా

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. అలాగే మంత్రి తుమ్మల వరదల కారణంగా జరిగిన పంట నష్టంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇవాళ(శుక్రవారం) సాయంత్రానికి నిర్దిష్టమైన లెక్కలతో పంట నష్టం వివరాలు అందించాలని ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని సూచించారు. అనంతరం వరద బాధిత ప్రాంతాల కలెక్టర్లతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

## వాట్సాప్ స్క్రీన్ షేరింగ్‌తో కొత్త మోసం

సాంకేతికతను వాడుకుని సైబర్ నేరగాళ్లు సరికొత్త పంథాలో మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సాప్‌లోని 'స్క్రీన్ షేరింగ్' ఫీచర్‌ను ఆసరాగా చేసుకుని అమాయకుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నారని తెలంగాణ పోలీసులు ప్రజలను హెచ్చరించారు. ఈ తరహా మోసాల పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు అనుసరిస్తున్న విధానాన్ని పోలీసులు వివరించారు. వీరు ముందుగా ప్రముఖ కంపెనీల కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్‌లుగా లేదా బ్యాంకు సిబ్బందిగా పరిచయం చేసుకుని బాధితులకు ఫోన్ చేస్తారు. మీ ఖాతాలో సమస్య ఉందని, సాంకేతిక లోపం సరిచేస్తామని లేదా ఏదైనా సహాయం చేస్తామని నమ్మబలుకుతారు. సమస్యను పరిష్కరించేందుకు వాట్సాప్‌లో స్క్రీన్ షేర్ చేయాలని కోరతారు. వారి మాటలు నమ్మి ఎవరైనా స్క్రీన్ షేర్ చేస్తే, వారి ఫోన్ మొత్తం నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లినట్లే. ఒకసారి స్క్రీన్ షేర్ చేశాక, మన ఫోన్‌లో ఏం చేస్తున్నామో అవతలి వ్యక్తి చూడగలడు. ఈ క్రమంలోనే వారు మనల్ని బ్యాంకింగ్ యాప్‌లు లేదా ఇతర ఆర్థిక లావాదేవీల యాప్‌లను ఓపెన్ చేయమని సూచిస్తారు. మనం పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు ఎంటర్ చేస్తుండగా వాటన్నింటినీ అవతలి వైపు నుంచి గమనించి, వెంటనే మన ఖాతాలోని డబ్బును వారి ఖాతాల్లోకి బదిలీ చేసుకుంటారు. "తెలియని వ్యక్తులు మిమ్మల్ని వాట్సాప్ గ్రూపుల్లో యాడ్ చేస్తే వెంటనే లెఫ్ట్ అవ్వండి. ఇన్వెస్టిమెంట్ టిప్స్ వంటివి చెప్తే అస్సలు పాటించకండి. తెలియని గ్రూపుల్లో వచ్చే లింక్స్ క్లిక్ చేయొద్దు. అనుమానాస్పద వాట్సాప్ గ్రూపులను రిపోర్ట్ చేయండి" అని తెలంగాణ పోలీసులు సూచించారు. పెట్టుబడులు పెట్టాలని లింక్స్ పంపిస్తే క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. ఉచిత రిజిస్ట్రేషన్ పేరిట ఊరిస్తే మోసపోవద్దని సూచించారు.

## రష్యాకు మద్దతు.. భారత్, చైనాకు అమెరికా సెనేటర్ హెచ్చరిక

రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలపై అమెరికా రిపబ్లికన్ పార్టీకి చెందిన సీనియర్ సెనేటర్ లిండ్సే గ్రాహం మరోసారి తీవ్రంగా విమర్శలు గుప్పించారు. ఈ దేశాల చర్యల వల్లే ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధ యంత్రాంగం కొనసాగుతోందని ఆయన ఆరోపించారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు మద్దతు ఇస్తున్నందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటోందని, ఇతర దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుందని ఆయన గట్టిగా హెచ్చరించారు. గురువారం ఉక్రెయిన్‌లోని కీవ్ నగరంపై రష్యా జరిపిన భీకర దాడిలో 23 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన జరిగిన వెంటనే లిండ్సే గ్రాహం సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించారు. "రష్యా నుంచి చౌకగా చమురు కొనుగోలు చేస్తూ పుతిన్ యుద్ధానికి ఊతమిస్తున్న భారత్, చైనా, బ్రెజిల్ వంటి దేశాలకు ఇప్పుడెలా అనిపిస్తోంది? మీ కొనుగోళ్ల వల్లే పిల్లలతో సహా అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోతున్నారు. పుతిన్‌కు మద్దతిచ్చినందుకు భారత్ ఇప్పటికే మూల్యం చెల్లిస్తోంది. మిగతా దేశాలకు కూడా త్వరలోనే ఇదే గతి పడుతుంది" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. గతంలో డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు భారత దిగుమతులపై 50 శాతం టారిఫ్‌లు విధించిన విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. పుతిన్‌కు మద్దతివ్వడం వల్లే భారత్ ఇలాంటి పరిణామాలను ఎదుర్కొంటోందని వ్యాఖ్యానించారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్న ఇతర దేశాలు కూడా ఇలాంటి పర్యవసానాలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. లిండ్సే గ్రాహం చాలాకాలంగా రష్యా చమురు ఆదాయంపై విమర్శలు చేస్తున్నారు. "చమురు, గ్యాస్ ఆదాయం లేకపోతే రష్యా కుప్పకూలిపోతుంది. భారత్, చైనా, బ్రెజిల్ వంటి దాని వినియోగదారులను దెబ్బతీయడమే మా ప్రధాన లక్ష్యం" అని ఆయన గతంలో ఎన్‌బీసీకి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఇతర దేశాల నుంచి వస్తున్న ఆదాయంతోనే రష్యా యుద్ధాన్ని కొనసాగిస్తోందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ప్రజల గోడును గాలికొదిలేసి.. విలాసవంతమైన ప్రాజెక్టులపై సమీక్షలా

హైదరాబాద్: భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే.. సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం విలాసవంతమైన ప్రాజెక్టులపై సమీక్షలు చేస్తున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆక్షేపించారు. ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. భారీ వర్షాలతో ప్రజాజీవనం స్తంభించిందని, పెద్ద ఎత్తున ప్రాణ, ఆస్తినష్టం జరిగిందన్నారు. ప్రజలు సాయం కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. "సీఎం రేవంత్ రెడ్డి ప్రజల కష్టాలు పట్టించుకోవడం లేదు. విలాసవంతమైన, లాభదాయకమైన ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహిస్తున్నారు. రూ.3.5లక్షల కోట్లతో 2036 ఒలింపిక్స్ నిర్వహణ, రూ.1.5లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ, రూ.225 కోట్లతో హైదరాబాద్ బీచ్ ప్రాజెక్టుల గురించి చర్చలు జరుపుతున్నారు. ప్రజల గోడును గాలికొదిలేసి, డబ్బు సంపాదించే పనులపైనే రేవంత్‌రెడ్డి అండ్ కో దృష్టి పెట్టింది. ఇది ప్రజాపాలన కాదు"అని కేటీఆర్ ట్వీట్‌లో పేర్కొన్నారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఆర్థిక సహాయంతో నూతన టాయిలెట్ రూములకు శంకుస్థాపన

నిడదవెల్లి పాఠశాలలో తీరనున్న విద్యార్థుల కష్టాలు

శంకస్థాపన చేసిన కేశంపేట మండల నాయకులు

సంతోషం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్తులు



**సామాన్యుడి అస్త్రం షాద్ నగర్:** షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్ రూములు లేవని ఆ పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో టాయిలెట్ రూముల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు మరియు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో టాయిలెట్ రూముల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞత తెలిపుతు సంతోషం వ్యక్తం చేశారు తమ సమస్యల పట్ల సత్వరమే స్పందించి తగు సౌకర్యాలను ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపిపి సురేందర్,నిడదవెల్లి మాజీ సర్పంచులు బడుక వెంకటయ్య,జంగయ్య, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాదయ్య,సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య,నాయకులు నాగిళ్ల వెంకట్, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు నాగరాజు,కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్ మరియు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ అనిత గారు నిరదవేల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమాపతి మరియు మాజీ వార్డ్ మెంబర్లు బండ నిరంజన్ పైజాన్ ఖాన్,సత్యనారాయణ శ్రీనివాస్ పద్మ జి విక్య నాయక్ రమేష్ నాయక్ చందు నాయక్ బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, బద్రి నాయక్ గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది

## మోదీకి జపాన్‌లో ప్రత్యేక కానుక

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన జపాన్ పర్యటనలో భాగంగా తొలిరోజునే ఒక ప్రత్యేకమైన బహుమతిని అందుకున్నారు. జపాన్ సంస్కృతిలో విశిష్ట స్థానమున్న 'దరుమా బొమ్మ'ను దరుమాజీ ఆలయ ప్రధాన పూజారి రెవ్ సైషీ హిరోసే ఆయనకు బహూకరించారు. చూడటానికి సాధారణ బొమ్మలా కనిపించినప్పటికీ, దీని వెనుక ఉన్న చరిత్ర, దీని మూలాలు భారతదేశంతో ముడిపడి ఉండటం విశేషం.

### ఏమిటీ దరుమా బొమ్మ ప్రత్యేకత?

జపాన్‌లో దరుమా బొమ్మను పట్టుదలకు, అదృష్టానికి చిహ్నంగా భావిస్తారు. కాగితపు గుజ్జుతో తయారుచేసే ఈ బొమ్మను లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, వాటిని సాధించడానికి ఒక సంకేతంగా ఉపయోగిస్తారు. దీని కింది భాగం గుండ్రంగా ఉండటం వల్ల, కింద పడేసినా వెంటనే తిరిగి లేచి నిలబడుతుంది. "ఏడుసార్లు పడినా, ఎనిమిదోసారి లేచి నిలబడాలి" అనే జపాన్ సామెతకు ఇది ప్రతిరూపంగా నిలుస్తుంది. ఆ దేశ సంప్రదాయం ప్రకారం, ఏదైనా ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నప్పుడు ఈ బొమ్మకు ఒక కన్ను దిద్దుతారు. ఆ లక్ష్యం లేదా కోరిక నెరవేరిన తర్వాత రెండో కన్ను వేసి తమ విజయాన్ని పూర్తిచేస్తారు.

### భారతదేశంతో విడదీయరాని బంధం

ఈ బొమ్మకు స్ఫూర్తి మన దేశానికి చెందిన బౌద్ధ సన్యాసి బోధిధర్ముడు. 5వ శతాబ్దానికి చెందిన బోధిధర్ముడు కాంచీపురంలో జన్మించారు. ఆయన జెన్ బౌద్ధమత స్థాపకుడిగా ప్రసిద్ధి చెందారు. జపాన్‌లో ఆయన్ను 'దరుమా దైషీ'గా ఎంతో గౌరవిస్తారు. చైనాలోని హెనాన్ ప్రావిన్స్‌లో ఒక గుహలో ఆయన చేతులు, కాళ్లు ముడుచుకుని ఏకధాటిగా తొమ్మిదేళ్లపాటు ధ్యానం చేశారని చెబుతారు. ఆయన ధ్యాన భంగిమకు ప్రతీకగానే ఈ బొమ్మకు కాళ్లు, చేతులు లేకుండా గుండ్రంగా రూపొందించారు. సంస్కృతంలోని 'ధర్మ' అనే పదం నుంచే 'దరుమా' అనే పేరు వచ్చిందని కూడా చెబుతారు. ఒక భారతీయ సన్యాసి స్ఫూర్తితో జపాన్‌లో ఒక సాంస్కృతిక చిహ్నం రూపుదిద్దుకోవడం ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక బంధానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## చైనాతో సంబంధాల బలోపేతానికి భారత్ సిద్ధంగా ఉంది

భారత్, పొరుగు దేశమైన చైనాతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలు, పరస్పర సున్నితత్వం అనే మూడు కీలక సూత్రాల ఆధారంగా వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృష్టితో ఈ బంధాన్ని బలోపేతం చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ప్రస్తుతం రెండు రోజుల జపాన్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ, శుక్రవారం ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ముఖ్యమైన వ్యాఖ్యలు చేశారు. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ ఆహ్వానం మేరకు తాను జపాన్ నుంచి నేరుగా చైనాలోని టియాంజిన్ నగరానికి వెళ్లనున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. అక్కడ జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సదస్సులో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది కజన్‌లో అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయినప్పటి నుంచి ఇరు దేశాల మధ్య సంబంధాలలో సానుకూల పురోగతి కనిపిస్తోందని మోదీ గుర్తు చేశారు. "భూమిపై అతిపెద్ద దేశాలు, పొరుగున ఉన్న భారత్-చైనాల మధ్య స్థిర మైన, స్నేహపూర్వక సంబంధాలు కొనసాగితే, అది కేవలం ప్రాంతీయంగానే కాకుండా ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు కూడా ఎంతో మేలు చేస్తుంది," అని ప్రధాని అభిప్రా యపడ్డారు. బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచం ఏర్పడటానికి ఇది చాలా కీలకమని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అస్థిరతను ప్రస్తావిస్తూ, ఆర్థికంగా బలమైన దేశాలైన భారత్-చైనా కలిసి పనిచేయడం ఎంతో అవసరమని మోదీ నొక్కిచెప్పారు. ప్రపంచ ఆర్థిక క్రమానికి స్థిరత్వం తీసుకురా వడంలో ఇరు దేశాల భాగస్వామ్యం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ భారత పర్యటనకు రావడం, ఇప్పుడు ప్రధాని మోదీ చైనాకు వెళ్తుండటం ప్రాధాన్యత సంతరించుకుంది.

## అమెరికా సుంకాల విధింపును వ్యతిరేకిస్తున్నాం

భారత ఆర్థిక వ్యవస్థను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన "డెడ్ ఎకానమీ" అనే విమర్శలను ఆస్ట్రేలియా తీవ్రంగా ఖండించింది. భారత్‌ను తాము అద్భుతమైన అవకాశాలున్న దేశంగా చూస్తున్నామని ఆస్ట్రేలియా వాణిజ్య మంత్రి డాన్ ఫారెల్ స్పష్టం చేశారు. భారత్‌తో ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు తమ దేశం ఎంతో ఆసక్తిగా ఉందని ఆయన అన్నారు. డాన్ ఫారెల్ మాట్లాడుతూ, "భారత్, ఆస్ట్రేలియా రెండూ అభివృద్ధి చెందుతున్న ప్రజాస్వామ్య దేశాలు. భారత్ వంటి దేశాలతో కలిసి పనిచేయాలని, ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు పెంచుకోవాలని మేము కోరుకుంటున్నాం. భారత్‌లో మాకు గొప్ప అవకాశాలు కనిపిస్తున్నాయి" అని విలేకరులకు తెలిపారు. అమెరికా సుంకాల విధింపు విధానాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. "మేము స్వేచ్ఛా, న్యాయమైన వాణిజ్యాన్ని నమ్మే దేశం. మా దేశానికి, మా కార్మికులకు శ్రేయస్సు చేకూరాలంటే స్వేచ్ఛా వాణిజ్యమే సరైన మార్గం. అందుకే భారత్‌పై గానీ, ఆస్ట్రేలియాపై గానీ సుంకాలు విధించడాన్ని మేము సమర్థించం" అని ఆయన తేల్చిచెప్పారు.

# సీఎస్ ఆర్ పేరుతోనూ.. ఆక్రమణలు



**హైదరాబాద్ :** కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ముసుగులో వందల కోట్ల విలువైన ప్రభుత్వ చెరువును అక్రమంగా మిం గేసి, తమ ప్రైవేట్ వెంచర్‌కు అందంగా మార్చేసుకుంది ప్రణీత్ ప్రణవ్ రియల్ ఎస్టేట్ సంస్థ. గాగిలాపూర్ గ్రామ పరిధిలోని చారిత్రక ఉస్మాన్‌కుంట చెరు వు ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా నామకరణం చేయబడి, ఆ సంస్థ నిర్మిస్తున్న విల్లాల సముదాయానికి ప్రత్యేక ఆస్తిగా ప్రచారం అవుతోంది. అధికారుల అండదండలతో జ రుగుతున్న ఈ అక్రమంపై స్థానికంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. చెరువు అభివృద్ధి పేరుతో ప్రభు త్వం నుంచి అనుమతులు పొందిన ప్రణీత్ ప్రణవ్, దానిని తమ సొంత ఆస్తి గా మార్చేసుకుంది. చెరువు కట్ట ఎత్తు పెం చడం, చుట్టూ గ్రీనరీ, లైటింగ్, వాకింగ్ ట్రాక్, పిల్లల ఆట వస్తువులు వంటి పనులకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, ఈ సంస్థకు చెరువుపై ఎటువంటి లీగల్ రైట్స్ లేవని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. అయినప్పటికీ, ప్రణీత్ ప్రణవ్ సంస్థ తమ విల్లాలను విక్రయించే క్రమంలో, ఈ చెరువు తమ ప్రాజెక్ట్‌లో అంతర్భాగమని, కేవలం తమ కొనుగోలుదారు లకు మాత్రమే దీనిపై ప్రత్యేక హక్కులు ఉంటాయని బహిరంగంగా ప్రచారం చేస్తోం ది. ఇది నిబంధనలకు విరుద్ధం.ఒకప్పుడు స్థానికులందరికీ అందుబాటు లో ఉన్న ఉస్మాన్‌కుంట చెరువు, ఇప్పుడు 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్ లేక్'గా మారి, కేవలం ప్రణీత్ ప్రణవ్ విల్లాల నివాసితులకు మాత్రమే పరిమితం కావడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెరువును అభివృద్ధి చేయడం మంచిదే అయినా, దానిని ప్రైవేట్ ఆస్తిగా మార్చి స్థానికులకు దూరం చేయడం అన్యాయమని వారు మం డిపడుతున్నారు. ఇది కేవలం తమ ప్రాజెక్ట్ విల్లాలను విక్రయించుకునేందుకు ఆ సంస్థ పన్నుతున్న పన్నాగం అని ఆవేదన చెందుతున్నారు.వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతున్నా, అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రణీ త్ ప్రణవ్ సంస్థ మామూళ్ల మత్తులో అధికారులను ముంచెత్తుతోందని, అందుకే ప్రభు త్వ భూములు ప్రైవేట్ పరం అవుతున్నాయ ని ఆరోపణలున్నాయి. ఈ వ్యవహారంపై ప్ర భుత్వం తక్షణమే జోక్యం చేసుకొని, చెరువు ను కాపాడాలని, దోషులపై కఠిన చర్యలు తీ సుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని సర్వేనంబర్లు 201పి నుంచి 212పి వరకు విస్తరించి ఉన్న సుమారు 70 ఎకరాల విస్తీర్ణంలో 'వెంకట ప్రణీత్ డెవలపర్స్'.. 'ప్రణీత్ ప్రణవ్ గ్రోవ్ పార్క్' పేరిట విల్లాల సముదాయాన్ని నిర్మిస్తోంది. ఈ భారీ ప్రాజెక్ట్ మధ్యలోనే 8 ఎకరాల 13 గుంటల విస్తీర్ణంలో మహమ్మద్ ఉస్మాన్‌కుంట చెరువు ఉంది. తమ విల్లాల అమ్మకాలను పెంచుకునేందుకు, కొనుగోలుదారులను ఆకట్టుకునేందుకు ప్రణీత్ ప్రణవ్ సంస్థ సీఎస్ఆర పథకాన్ని ఒక పాచికగా వాడుకుంది.రెవెన్యూ రికార్డుల ప్రకారం.. ఉస్మాన్‌కుంట చెరువు భూమి వివిధ వ్యక్తుల పేరుపైన పట్టా భూమిగా నమోదై ఉంది. నీరు లేని సమయంలో మాత్రమే పట్టాదారులకు సాగు చేసుకునే హక్కు ఉంటుంది తప్ప, మిగిలిన సమయంలో వారికి ఎటువంటి హక్కులు ఉండవు. అయితే ప్రణీత్ ప్రణవ్ సంస్థ సర్వే నంబర్లు 201, 22, 23, 204, 205తో పాటు ఫీడర్ ఛానల్, సర్ఫేస్ ఛానల్, బఫర్ జోన్ ప్రాంతాలను కలుపుకొని మొత్తం 9 ఎకరాల 32 గుంటల చెరువు స్థలాన్ని తమ అధీనంలోకి తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి.

# వాడి ప్రేమకథలో వేలు పెడితే ఇలాగే ఉంటుంది.. 'మోగ్లీ' గ్లింప్స్




రోషన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ' తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. రాజీవ్ కనకాల- సుమ వారసుడిగా చిత్రపరిశ్రమలో ఎంట్రీ ఇచ్చిన రోషన్ 'మోగ్లీ' ప్రేమకథతో వస్తున్నాడు. తాజాగా విడుదలైన గ్లింప్స్ నాని వాయిస్‌తో మొదలౌతుంది. 25 సంవత్సరాలు నిండని ఓ కుర్రాడు 30 మందిని తిండి, నిద్ర లేకుండా పరిగెత్తించాడంటూ నాని వాయిస్‌తో డైలాగ్ ప్రారంభమౌతుంది. వాడు గ్యాంగ్ స్టర్ కాదు, క్రిమినల్ కాదంటూనే వాడి కథేంటో తెలుసుకోవాలంటే మోగ్లీ చూడాలని చెప్పాడు. ఇందులో హీరోయిన్‌గా సాక్షి సాగర్ నటించారు. కలర్‌ఫోటో సినిమా దర్శకుడు సందీప్ రాజ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.




# బీర్ అనేది ఒక ఎమోషన్.. ఆసక్తికరంగా తమన్నా కొత్త వెబ్ సిరీస్ ట్రైలర్

ఇటీవలే 'ఓదెల 2'తో ప్రేక్షకులను అలరించిన మిల్కీ బ్యూటీ తమన్నా ఈసారి వెబ్ సిరీస్‌తో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుంది. నటి తమన్నా బాలీవుడ్ నటి డయానా పెంటీ ప్రధాన పాత్రల్లో వస్తున్న తాజా వెబ్ సిరీస్ 'డు యూ వనా పార్ట్‌నర్' కాలిన్, అర్చిత్‌కుమార్ ఈ వెబ్ సిరీస్‌కు సంయుక్తంగా దర్శకత్వం వహిస్తుండగా.. ప్రముఖ ఓటీటీ 'అమెజాన్ ప్రైమ్ వీడియో' ఒరిజినల్ సిరీస్‌గా ఈ చిత్రం రుపోందుతుంది. ఈ వెబ్ సిరీస్ సెప్టెంబర్ 12 నుంచి స్ట్రీమింగ్ కాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. కార్పోరెట్ జాబ్‌లతో విసిగిపోయిన ఇద్దరు స్నేహితులు స్వయంగా బీర్ తయారు చేసి కంపెనీ పెడదం అనుకుంటారు. ఈ క్రమంలో వారికి ఎదురైన అనుభవాలు ఏంటి అనేది ఈ వెబ్ సిరీస్ స్టోరీ అని తెలుస్తుంది. కామెడీ అండ్ థ్రిల్లర్‌గా ఈ సిరీస్ రాబోతుంది.

# పెళ్లి పీటలెక్కనున్న విశాల్.. హీరోయిన్ సాయి ధన్సికతో నిశ్చితార్థం

కోలీవుడ్ అగ్ర నటుడు విశాల్, నటి సాయి ధన్సిక వివాహ బంధంలోకి అడుగుపెట్టనున్నారు. నేడు విశాల్ విశాల్ పుట్టినరోజు సందర్భంగా వీరి నిశ్చితార్థం చెన్నైలోని విశాల్ నివాసంలో అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ జంట తమ ప్రేమ విషయాన్ని మే నెలలోనే వెల్లడించిన విషయం తెలిసిందే. నిజానికి ఈరోజు వీరి వివాహం జరగాల్సి ఉండగా.. నడిగర్ సంఘం భవన(తమిళ ఫిల్మ్ అసోసియేషన్) నిర్మాణ పనులు పూర్తి కావాల్సి ఉన్నందున వివాహాన్ని వాయిదా వేసుకున్నారని తెలుస్తోంది. హీరోయిన్ ధన్సిక విషయానికి వస్తే.. హీరోయిన్ పక్కన జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ మొదలుపెట్టిన ఈ అమ్మడు రజనీకాంత్ కబాలి సినిమాతో ఒక్కసారిగా స్టార్ హీరోయిన్‌గా మారింది. ఈ సినిమాలో సూపర్ స్టార్ కూతురిగా నటించడంతో అందరి కళ్లు ఈ ముద్దుగుమ్మపై పడ్డాయి. అనంతరం తమిళంతో పాటు తెలుగులో ఫుల్ బిజీగా మారింది ఈ అమ్మడు.



# 'టీమిండియా బెస్ట్ కెప్టెన్ అతడే.. సాధారణ జట్టుతో అద్భుత విజయాలు'

టీమిండియాకు ఎంతో మంది ఇప్పటి వరకు కెప్టెన్లుగా పనిచేశారు. అయితే, వీరిలో ప్రపంచకప్ టైటిల్స్ అందించిన సారథులు మాత్రం ప్రత్యేకం. 1983లో కపిల్ దేవ్ తొలిసారి భారత్‌ను వన్డే వరల్డ్‌కప్ టోర్నీలో గెలిపించి ఐసీసీ ట్రోఫీని అందించగా.. 2007లో మహేంద్ర సింగ్ ధోని తొట్టతొలి టీ20 ప్రపంచకప్‌లో టీమిండియాను చాంపియన్‌గా నిలిపాడు. జట్టు పరివర్తన దశలో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న ధోని.. 2011లో సొంతగడ్డపై భారత్‌కు వన్డే వరల్డ్‌కప్ కూడా అందించాడు. ఆ తర్వాత రెండేళ్లకు అంటే.. 2013లో ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ టైటిల్ కూడా గెలిచాడు. ఇక ధోని తర్వాత మళ్లీ రోహిత్ శర్మ భారత్‌కు ఐసీసీ ట్రోఫీలు అందించిన కెప్టెన్‌గా నిలిచాడు. టీ20 ప్రపంచకప్-2024తో పాటు ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025 ట్రోఫీని రోహిత్ సేన గెలిచింది. ఇలా ఈ ముగ్గురు మేజర్ టైటిళ్లు గెలిచినా.. ధోని మాత్రం మూడు ట్రోఫీలతో వీరిద్దరి కంటే ఓ అడుగు ముందే ఉన్నాడు.

**అత్యుత్తమ కెప్టెన్ ధోని**



ఈ నేపథ్యంలో ధోనిని ఉద్దేశించి భారత మాజీ క్రికెటర్, కామెంటేటర్ సంజయ్ మంజ్రేకర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "పాత రోజుల్లో ఇమ్రాన్ ఖాన్ (పాకిస్తాన్).. అతడి తర్వాత అత్యుత్తమ కెప్టెన్ అంటే మహేంద్ర సింగ్ ధోని. సారథిగా తానెంత చేయగలడో అంతా చేశాడు. తానై ముందుండి నడిపించాడు. ఒంటిచేత్తో భారాన్ని మోశాడు. అనుభవం లేని.. ఓ సాధారణ జట్టును ప్రపంచకప్ విజేతగా నిలిపాడు. అందుకు టీ20 ప్రపంచకప్-2007 చక్కటి ఉదాహరణ.

**అందరికీ ఇది సాధ్యం కాదు**

ముఖ్యంగా మెగా టోర్నీ ఫైనల్స్‌లో అతడి ఆత్మవిశ్వాసం చూస్తే ముచ్చటేసేది. సాధారణ లీగ్ మ్యాచ్‌లాగే ఫైనల్లోనూ కూల్‌గా పనిచేసుకుంటూ పోతాడు. అందరికీ ఇది సాధ్యం కాదు. ఆటగాళ్లలోని అత్యుత్తమ ప్రతిభను వెలికితీసి సునాయాసంగా గెలిచేస్తాడు. కీలక సమయాల్లో రాణించగల ఆటగాళ్లు దొరుకుతూనే ఉంటారు. కానీ వారి సేవలను సద్వినియోగం చేసుకోగల కెప్టెన్లు అరుదు. అందుకే నా దృష్టిలో ఎంఎస్ అత్యుత్తమ, విభిన్న కెప్టెన్" అని సంజయ్ మంజ్రేకర్ స్టాలిన్ మథియాస్ పాడ్‌కాస్ట్‌లో పేర్కొన్నాడు.

# స్పోర్ట్స్

## హర్మన్‌ప్రీత్ హ్యాట్రిక్ గోల్.. చైనాను చిత్తు చేసిన టీమిండియా



స్వదేశంలో జరుగుతున్న హాకీ ఆసియా కప్‌లో భారత జట్టు బోణీ కొట్టింది. ఆరంభ పోరులో డిఫెండింగ్ ఛాంపియన్ చైనాకు షాకిస్తూ పాయింట్ల ఖాతా తెరిచింది టీమిండియా. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగగా ప్రత్యర్థిని చిత్తుగా ఓడించింది. సారథి జోరుకు జుగురాజ్ సింగ్ గోల్ కూడా తోడవ్వడంతో 4-3తో మ్యాచ్‌ను ముగించిన టీమిండియా గ్రూప్ ఏ నుంచి అగ్రస్థానంలో నిలిచింది. రాజ్‌గిర్ వేదికగా ప్రారంభమైన ఆసియా కప్‌లో భారత పురుషుల హాకీ జట్టు అదిరే ఆటతో చైనాను మట్టికరిపించింది. గ్రూప్ దశలోని తొలి పోరులో ఆట మొదలైన కాసేపటికే ప్రత్యర్థి జట్టు తొలి గోల్ చేసి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయినా సరే ఒత్తిడికి లోనవ్వని భారత బృందం టాప్ గేర్‌లో ఆడింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ చైనా డిఫెన్స్‌ను ఛేదిస్తూ హ్యాట్రిక్ గోల్స్ చేశాడు. చైనా ఆటగాళ్లు సైతం మరో రెండు గోల్స్ చేయడంతో స్కోర్లు సమం అయ్యాయి. ఉత్కంఠ నెలకొన్న వేళ.. జుగ్‌రాజ్ సింగ్ బంతిని గోల్ పోస్ట్‌లోకి పంపడంతో టీమిండియా ఆటగాళ్లు సంబురాలు చేసుకున్నారు. ఈ మెగా టోర్నీలో భారత జట్టు ఛాంపియన్‌గా నిలిస్తే ఈ ఏడాది జరుగబోయే ఎఫ్ఐహెచ్ హాకీ వరల్డ్ కప్ బెర్తు కైవసం చేసుకుంటుంది.

# ఆరో పతకం ఆశలు ఆవిరి.. సింధుకు షాకిచ్చిన తొమ్మిదో సీడ్!

బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్‌లో దూసుకెళ్తున్న పీవీ సింధు పోరాటం ముగిసింది. మహిళల సింగిల్స్‌లో పతకంపై ఆశలు రేపిన తెలుగు తేజం అనూహ్యాగా క్వార్టర్ ఫైనల్లో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఉత్కంఠగా సాగిన పోరులో తొమ్మిదో సీడ్ పుత్రి కుసుమ వర్దానీ (ఇండోనేషియా) చేతిలో ఐదుసార్లు ఛాంపియన్ అయిన సింధు ఓటమిపాలైంది. దాంతో.. మరోసారి మెగా టోర్నీలో టైటిల్ సాధించకుండానే సింధు ఇంటిదారి పట్టింది. ప్రపంచ ఛాంపియన్‌షిప్స్‌లో జోరు చూపిస్తున్న సింధు క్వార్టర్ ఫైనల్లో చేతులెత్తేసింది. పదహారో రౌండ్‌లో రెండో సీడ్‌ను చిత్తు చేసిన ఒలింపిక్ విజేత.. ఇండోనేషియా షట్లర్ మర్దానీకి పోటీ ఇవ్వలేకపోయింది. తొలి సెట్‌లో ఆధిపత్యం చెలాయించిన వర్దానీ 21-14తో ముందంజ వేసింది. అయితే.. రెండో సెట్‌లో గొప్పగా పోరాడిన సింధు ప్రత్యర్థికి షాకిస్తూ 21-13తో సెట్ గెలిచింది. దాంతో, మ్యాచ్ మూడో సెట్‌కు వెళ్లింది. అయితే.. నిర్ణయాత్మక సెట్‌లో భారత షట్లర్ దూకుడుగా ఆడలేకపోయింది. ఫలితంగా 16-21తో సెట్‌తో పాటు సెమీఫైనల్ బెర్తును చేజార్చుకుంది సింధు. దాంతో, ఈ పోటీల్లో ఆరోసారి ఛాంపియన్‌గా నిలవాలనుకున్న ఆమె కలలు కల్లలయ్యాయి. ఈ టోర్నీలో భారత స్టార్ గతంలో ఒక స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు సాధించింది. జాంగ్ నింగ్ (చైనా) తర్వాత వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో అత్యధికంగా ఐదు పతకాలు గెలుపొందిన రెండో షట్లర్ సింధునే కావడం విశేషం.



**తనీషా, ధ్రువ్ జోడీకి చుక్కెదురు**

మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ తనీషా క్రాస్టో, ధ్రువ్ కపిల జోడీ కూడా ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించింది. పదహారో రౌండ్‌లో ఐదో సీడ్ జంటపై సంచలన విజయంతో ఆశలు రేపిన ఈ జోడీ సైతం క్వార్టర్ ఫైనల్లోనే వెనుదిరిగింది. శుక్రవారం హోరాహోరీగా జరిగిన పోరులో నాలుగో సీడ్ జంట చెన్ తంగ్‌జీ, తో ఇవీ(మలేషియా) చేతిలో పరాజయం పాలైంది భారత ద్వయం. దాంతో, ఈ టోర్నీలో పతకం గెలిచిన మూడో భారత జంటగా రికార్డు నెలకొల్పే అవకాశాన్ని చేజార్చుకున్నారు తనీషా, ధ్రువ్.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.